RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 282 ‖ ఆదిలాబాద్ ‖ శుక్రవారం, ఏప్రిల్ 04 , 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి

- అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్? నగరంలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు.భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయం తో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు.వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు.జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు

### జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి.

**వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి**

వరంగల్ :

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహాక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.

నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.



## బండెనక బండి కట్టి గులాబీల జెండ పట్టి ...

- బి.ఆర్.ఎస్ రజతోత్సవ పాటను
- ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్

హైదరాబాద్ : రచయిత , గాయకుడు , మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన “బండెనక బండి కట్టి గులాబీల జెండ పట్టి ...” బి.ఆర్.ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గారు గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు . నాటి నుండి నేటి వరకు బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు , కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు . కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు , మాజీ మంత్రులు , మాజీ ఎమ్మెల్యేలు , నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

**-హెచ్‌సీయు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు**

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నది. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపింది. ఈ నేపథ్యంలో ఇట్టి భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తుంది. ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.

### వర్షానికి పిడుగు పడి దాదాపు 20 మేకలు మృతి

సదాశివపేట ఏప్రిల్ 3 : తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. వర్షానికి పిడుగు పడి దాదాపు 20 మేకలు మృతి చెందాయి. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలం ఇషిర్థబాద్‌లో ఈ ఘటన జరిగింది.గ్రామంలోని లచ్చయ్యకు చెందిన 20 మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి. దీంతో గొర్రెల కాపరి లచ్చయ్య కన్నీరు మున్నీరయ్యారు.ఇక, సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ శివారులో ఉన్న ఓ గోదాం ప్రహరీ గోడ వర్షం కారణంగా కూలి ఒకరు చనిపోయారు. మృతుడిని గజ్వేల్‌కు చెందిన ఇమ్మత్‌ఖాన్(55)గా గుర్తించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర ప్రకటించింది.

### అప్పుడు స్పందించారు.. ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు పవన్: ప్రకాశ్ రాజ్

అమరావతి ఏప్రిల్ 3 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పై నటుడు ప్రకాశ్ రాజ్ విరుచుకుపడ్డాడు. ఓ ఇంటర్వ్యూలో తాజా రాజకీయాలు, జాతీయ అవార్డుల గురించి ఆయన స్పందించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పుడు ప్రజా సమస్యల గురించి మాట్లాడేవారని, అధికారంలోకి వచ్చిన తరువాత వాటి గురించి అంతగా పట్టించుకోవడంలేదని చురకలంటించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా సమయం ఎందుకు వృథా చేస్తున్నారని దుయ్యబట్టారు. సనాతన ధర్మానికి తాను ఎప్పుడు వ్యతిరేకంగా లేను అని, తిరుమల లడ్డూ అనేది చాలా సున్నితమైన అంశమని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం కావడంతో చాలా జాగ్రత్త మాట్లాడాలని, రకరకాలుగా మాట్లాడుకోవడానికి సినిమా కాదు అని చురకలంటించారు. లడ్డూ తయారీలో నిజంగా కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో తిరుపతి లడ్డూ విషయంలో ప్రకాశ్ రాజ్ ట్వీట్‌పై పవన్ కల్యాణ్ స్పందించిన విషయం తెలిసిందే.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన..

- పార్టీలతో సంబంధం లేకుండా సభలోని సభ్యులందరూ దీనికి ఆమోదం

న్యూఢిల్లీ ఏప్రిల్ 3 : రెండు తెగల మధ్య రేగిన విబేధాల కారణంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్లు చెలరేగాయి. పరిస్థితిని అందుపులోకి తీసుకువచ్చేందుకు.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది..మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పార్టీలతో సంబంధం లేకుండా సభలోని సభ్యులందరూ దీనికి ఆమోదం తెలిపారు. దీన్ని ధ్రువీకరిస్తూ.. ఒక చట్టబద్ధమైన తీర్మానాన్ని ఆమోదించారు. బిల్లుకు ఆమోదం తెలిపినప్పటికి.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలకు కేంద్రమే కారణం అంటూ విపక్షాలు విమర్శలు చేశాయి. సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. “ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది. గత నాలుగు నెలలుగా మణిపూర్‌లో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోలేదు. మైతి, కుకి తెగల మధ్య చర్చలు జరపడమే ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం” అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం నాడు.. లోక్‌సభలో వక్ఫ్ బిల్లు 2025 ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో దీనిపై చర్చించేందుకు.. బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారుజాము 2




గంటల వరకు సుదీర్ఘ సమయం పాటు సభ కొనసాగింది.ఈ క్రమంలోనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం తెల్లవారుజామున ఉదయం 2 గంటలకు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టారు. సుమారు 40 నిమిషాల పాటు దీనిపై చర్చించారు. అనంతరం సభ ఈ తీర్మానాన్ని వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది.ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. “మొత్తం మీద మణిపూర్‌లో పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. ప్రజలు శిబిరాల్లో ఉన్నంత వరకు, పరిస్థితి సంతృప్తికరంగా ఉందని చెప్పడం భావ్యం కాదు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది” అని తెలిపారు.హైకోర్టు ఆదేశం తర్వాతనే మణిపూర్‌లో హింస చెలరేగిందని అమిత్ షా చెప్పుకొచ్చారు. “హైకోర్టు ఆదేశాలు వెలువడిన రోజే.. మేము కేంద్ర బలగాలను వాయుమార్గంలో మణిపూర్‌కి పంపాము. మా వైపు నుండి చర్యలను తీసుకోవడంలో, పరిస్థితిని అదుపు చేయడంలో ఎటువంటి ఆలస్యం జరగలేదు” అని స్పష్టం చేశారు.2023 మేలో ప్రారంభమైన హింసలో ఇప్పటివరకు 260 మంది మరణించారని.. వారిలో 80 శాతం మంది గొడవలు ప్రారంభం అయిన తొలి నాళ్లలోనే అనగా మే నెలలోనే ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా చెప్పుకొచ్చారు.”సుమారు ఒక దశాబ్దం పాటు మణిపూర్‌లో చెదురుమదురు హింస కొనసాగింది. ఫలితంగా ఇక్కడ ఇప్పటి వరకు సుమారు 750 మంది ప్రాణాలు కోల్పోయారు. 1997-98లో కుకి-పైతి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ గొడవల్లో సుమారు 352 మంది మరణించారు. 1990లలో మెయిటే-పంగల్ ఘర్షణల్లో 100 మందికి పైగా మరణించారు. అప్పటి ప్రధానమంత్రి, అప్పటి హోంమంత్రి కానీ మణిపూర్‌ను సందర్శించలేదు” అని అమిత్ షా విమర్శించారు.మణిపూర్‌లో దశాబ్దాలుగా గొడవలు జరుగుతున్నప్పటికి.. కేవలం బీజేపీ పాలనలో మాత్రమే హింస చెలరేగిందని ఒక అభిప్రాయం ప్రచారంలోకి వచ్చిందని.. అది సరైనది కాదన్నారు అమిత్ షా.రాష్ట్రపతి పాలనకు సంబంధించి చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్.. తమ పార్టీ ఈ తీర్మానానికి మద్దతు ఇస్తుందన్నారు. అయితే రాష్ట్రంలో శాంతి, భద్రతలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇరు వర్గాల మధ్య చర్చలను ప్రోత్సాహించాల్సిందిగా కోరారు.అలానే టీఎంసికి చెందిన సయాని ఘోష్ మాట్లాడుతూ, తమ పార్టీ కూడా ప్రెసిడెంట్ రూల్ తీర్మానానికి మద్దతు ఇస్తుందని, అయితే త్వరితగతిన శాంతిభద్రతలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.




### అమలులోకి వచ్చిన 2025లో వక్ఫ్ సవరణ బిల్లు

న్యూ డిల్లీ ఏప్రిల్ 3 : భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణకు సంబంధించి 1995లో వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చింది. అయితే, ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందంటూ మోదీ సర్కారు సవరణ తీసుకొచ్చింది. దీనికి నిన్న లోక్ సభ ఆమోదముద్ర వేసింది. ఇంతకీ ఈ మార్పుల సంగతి ఒక్కసారి చూద్దాం. 1995 లో చట్టం ముస్లిం సమాజంలో దానధర్మాల ఆస్తులను మతపరమైన, సామాజిక ఉద్దేశాల కోసం రక్షించడానికి రూపొందింది. అయితే, దీనిలో కొన్ని లోపాలు అవినీతి, ఆస్తుల దుర్వినియోగం, పారదర్శకత లేమి కారణంగా కేంద్ర ప్రభుత్వం 2025లో వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టింది.1995 చట్టం ప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టం కింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన, దాతృత్వ ఉద్దేశాల కోసం శాశ్వతంగా అంకితం చేయడం. ఇది మూడు రకాలుగా ఏర్పడుతుంది: 1) ప్రకటన ద్వారా, 2) దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్ బై యూజర్), 3) వారసత్వం అంతరించినప్పుడు (వక్ఫ్-అలల్-ఔలాద్). ఈ చట్టం కింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించే, వాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వే చేస్తారు. వివాదాలను వక్ఫ్ ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి, వీటి నిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం, వక్ఫ్ బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాలి, ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. అయితే, ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం, ఆస్తుల దుర్వినియోగం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఉదాహరణకు కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్ బోర్డులు ప్రభుత్వ ఆస్తులను కూడా వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదమైంది.ఇక, కొత్తగా తెచ్చిన 2025 బిల్లు వక్ఫ్ చట్టాన్ని “యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్”గా పేరు మార్చుతోంది. ఈ బిల్లు పారదర్శకత, సాంకేతికత ఆధారిత నిర్వహణను లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త నిబంధనల ప్రకారం, వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి అతని సొంతం కావాలి. తాజా చట్టంలో “వక్ఫ్ బై యూజర్” నిబంధన తొలగించబడింది. వక్ఫ్-అలల్-ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్‌కు మారింది. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరు నెలల్లో కేంద్రీయ పోర్టల్‌లో నమోదు చేయాలి. వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతో పాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను చేర్చాలి. ట్రిబ్యునల్ నిర్ణయాలు అంతిమం కావు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీల్ చేయవచ్చు. సెక్షన్ 40 తొలగించబడి, వక్ఫ్ బోర్డులు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉండదు. 1995 చట్టం వక్ఫ్ ఆస్తుల రక్షణపై దృష్టి పెట్టగా, 2025 బిల్లు పారదర్శకత, దుర్వినియోగ నివారణ, స్త్రీల హక్కుల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చింది. అయితే, వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తి తగ్గడం,

ప్రభుత్వ జోక్యం పెరగడం వివాదాస్పదమైంది. ఈ సవరణలు ముస్లిం సమాజ ఆస్తుల నిర్వహణలో కొత్త దశను తెస్తాయా లేదా అన్నది చూడాలి.

## టారిఫ్‌ల నుంచి రష్యా, ఉత్తర కొరియా దేశాలకు మినహాయింపు ఇచ్చిన ట్రంప్..



న్యూ డిల్లీ ఏప్రిల్ 3 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లుగానే చేశారు. ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఒక్కో దేశానికి ఒక్కో టారిఫ్‌ను విధించారు. అత్యధికంగా కంబోడియా దిగుమతులపై 49 శాతం, భారత్‌పై 26 శాతం టారిఫ్‌ను వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆయన పరస్పర సుంకాల ప్రకటన నుంచి కొన్ని దేశాలకు మినహాయింపు లభించింది.అందులో రష్యా తోపాటు ఉత్తర కొరియా బెలారస్, క్యూబా సహా పలు దేశాలు ఉన్నాయి. ఆయా దేశాలపై ఇప్పటికే పలు ఆంక్షలు ఉన్న నేపథ్యంలో ఈ సుంకాలు వర్తించవని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇప్పటికే అమెరికా ఆంక్షలు ఉన్న ఇరాన్, సిరియా దేశాలు మాత్రం సుంకాల దెబ్బను ఎదుర్కోక తప్పలేదు. ఆయా దేశాలపై 10, 40 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా అధ్యక్షుడు ప్రకటించారు.కాగా, గురువారం వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని అధ్యక్షుడు తెలిపారు. అయితే, కనీసం 10 శాతం సుంకం చెల్లించాలని స్పష్టం చేశారు. ఇక అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న ఇతర దేశాలపై మాత్రం.. ఆయా దేశాలు విధిస్తున్న సుంకాల్లో సగం మేర తాము విధిస్తున్నట్లు వెల్లడించారు. భారత్ తమ ఉత్పత్తులపై 52% సుంకం విధిస్తున్నందున, తాము 26% సుంకం విధిస్తున్నట్లు తెలిపారు. చైనాపై 34 శాతం, ఈయూపై 20 శాతం సుంకాలు విధించినట్లు తెలిపారు. కెనడా మెక్సికో దిగుమతుల పైనా సుంకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. ఈక్రమంలోనే ఆయన తాజా ప్రకటనలో ఈ దేశాల ప్రస్తావన తేలేదు.

# సంపాదకీయం

## భారతీయ సమాజం తిరోగమిస్తున్నదా?

భూస్వామ్య, పితృస్వామిక వ్యవస్థకు మూలాధారమైన తిరోగామి హిందుత్వ విధానంపై ఆధారపడిన సమాజంలో నేడు మనమున్నాం. ఆ వ్యవస్థకు గుర్తులుగా ఉన్న అన్నిరకాల రుగ్మతలను, వివక్షలను, అసమానతలను పాలకవర్గాలు తమ రాజకీయ ప్రయోజనాలకు, ఆర్థిక దోపిడీకి వాడుకుంటున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన దేశంలోనే ఉన్నది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కులం, మతం, ప్రాంతం, లింగ భేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముండ్ల కంచెలా ఉన్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మికవర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి. సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సీఐటీయూ తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నది. సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నది. రాష్ట్రంలో నేటికీ పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగులూ వివక్ష, దాడులకు గురవుతూనే ఉన్నారు. సమాజంలో ఉన్న వివక్ష, సహచర ఉద్యోగులు, కార్మికులు పాటిస్తున్న వివక్ష ఈ రెండింటినీ వారు అనుభవించాల్సి వస్తున్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల పదోన్నతులు దక్కడం లేదు. దళిత ఉద్యోగుల ఎడల రిజర్వేషన్ కేటగిరీ అంటూ చిన్నచూపు చూస్తున్నారు. డ్యూటీ చేస్తున్న పని ప్రదేశాలు మధ్యాహ్నం లంచ్ చేసే దగ్గర కూడా వివక్ష కొనసాగుతున్నది. ప్రత్యేకంగా కార్మికుడి సామర్థ్యం, హోదా నుండి కాకుండా వారి కులం ఆధారంగా గౌరవిస్తున్న అమానుష స్థితి ఉంది. 77 సంఎలు స్వాతంత్ర్యానంతరం కూడా పట్టణ ప్రాంతాల్లో దళిత ఉద్యోగ, కార్మికులకు ఇండ్లు అద్దెకు ఇవ్వకపోవడం శోచనీయం. దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, దళితులకు క్షవరం చేయని స్థితి, దసరా పండుగ సందర్భంగా దళితులను జమ్మి ఆకు తెంప నీయకపోవడం, బతుకమ్మ ఆడనీయని ప్రాంతాలు, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండపై వీరిని కూర్చోనీయకపోవడం, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు నిత్యకృత్యం. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై 128 కులదురంహకార హత్యలు జరిగాయి. భువనగిరిలో అంబోజీ నరేష్‌ను హతమార్చారు. మంథనిలో మధుకర్‌ను కుల దురహంకారంతో అమానుషంగా అంతమొందించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసి ఊరేగించి అవమానపర్చారు. కుక్కగూడ దళిత హెడ్‌మాస్టర్ రాములుపై మతోన్మాదులు రెచ్చిపోయి దాడి చేసి అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మతపరమైన దాడులు, విద్వేషపు అల్లర్లు కోకొల్లలు.వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయ త్నిస్తున్నది. దేశ భక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని భగం చేస్తున్నది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ అగ్ర నాయకత్వమే బహిరంగంగా ప్రకటించింది. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసే సమయంలోనే బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) రాజ్యాంగం, అంబేద్కర్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. వారు అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి భారత రాజ్యాంగంలో స్థానం లేకుండా పోయిందని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో పలు వ్యాసాలు రాశారు. మన దేశానికి ప్రస్తుత రాజ్యాంగం పనికిరాదన్నారు. ఇప్పుడు ఆరెస్సెస్ కనుసన్నల్లో పాలన చేస్తున్న బీజేపీ అదును చూసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నది. ఈ ప్రమాదాలను కార్మికవర్గం ప్రతిఘటించాలి! రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి!!భారత రాజ్యాంగం ఆర్టికల్-14, 16, 19 (1) (సి), 23, 24, 38, 41ల ద్వారా కార్మిక హక్కులకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది. కార్మికుల సంక్షేమం, హక్కులు, బాధ్యతలు రాజ్యాంగంలో పొందుపర్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ప్రభుత్వరంగ సంస్థలను ఆధునిక దేవాలయాలతో పోల్చింది నాయకగణం. కానీ నేడు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాటిని సమాధి చేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం, మూసివేయడం, వాటి ఆస్తులను నేషనల్ మానైటేజేషన్ పైప్‌లైన్ ద్వారా తెగనమ్మడం, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి నిర్ణయాల వల్ల దళిత, గిరిజన, బలహీన, పీడిత వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నీరుగారుస్తున్నది. పేదలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను కాలరాస్తున్నది. రిజర్వేషన్లకు పాతరేస్తున్నది. ఆర్టికల్-14కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. చట్టం ముందు అందరూ సమానమేననే భావనలకు తిలోదాకాలిచ్చింది. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించచూస్తున్నది. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తున్నది. ఓ వైపు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, మరోవైపు మనువాద మతోన్మాద విధానాలను ఏకకాలంలో అమలు చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నది.జాతీయోద్యమ కాలంలోనూ, స్వాతంత్ర్యానంతర కాలంలోనూ భారతదేశంలో కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, అణచివేత, మూఢనమ్మకాలు, స్త్రీల హక్కులు, ఆర్థిక, సామాజిక దోపిడీ, పీడనల నుండి విముక్తి కోసం దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలతో పాటు వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎందరో మహనీయులు అశేష త్యాగాలు చేశారు. వారు నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాడారు. వారి పోరాటాలు, త్యాగాలు, వారు చేసిన కృషి ఫలితంగానే, నేడు ఆయా తరగతులకు కొన్ని హక్కులు, చట్టాలు, సౌకర్యాలు లభించాయి. ప్రజలను వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక విప్లవాత్మక మార్పులు సంభవించాయి. ఆ మహనీయులను స్మరించుకోవడానికి ప్రతి ఏడాది ఏప్రిల్ నెల ఓ ప్రత్యేకత చాటుతున్నది. అంటరానితనం, అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు, సామాజికవేత్తలు, విప్లవకారులు, దోపిడీ రహిత సమసమాజ స్థాపనను కాంక్షించే కార్మికోద్యమ నేతల వర్థంతులు, జయంతులు వరుసగా ఈ నెలలోనే రావడం విశేషం. అన్నిరకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి జీవితాంతం సమసమాజ స్థాపన లక్ష్యానికి కట్టుబడిన కార్మికోద్యమ నేత బిటి రణధివె వర్థంతి ఏప్రిల్ 6న, ఏప్రిల్ 10 భారత మహిళా కార్మికోద్యమ నేత కాఎం విమలా రణదివె జయంతి, ఏప్రిల్ 11న కుల వ్యవస్థ నిర్మూలనలతో పాటు మహిళా ఉద్ధరణ, హక్కుల కోసం కృషి చేసిన జ్యోతిరావ్ పూలే జయంతి, ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం, బానిసత్వంపై పదునైన ఆయుధాన్ని ఎక్కుపెట్టిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. ఈ మహానుభావులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలను నిర్వహించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. గత మూడేండ్లుగా ఈ ఒరవడి కొనసాగుతోంది. మనువాదానికి వ్యతిరేకంగా, కుల వివక్షను అంతం చేయడం, మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించడం, సామాజిక న్యాయం కోసం కార్మికవర్గ ఐక్యతను చాటడం వంటి మౌలిక లక్ష్యాలుగా ఈ సామాజిక సామాజిక న్యాయ వారోత్సవాన్ని నిర్వహించాలని కార్మికులకు నిర్దేశిస్తున్నది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది. అనేక కేసుల్లో బాధితులపై హత్యలు, లైంగికదాడుల ఘటనల తీవ్రత ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో రోజుకు 86కు పైగా లైంగికదాడులు, లైంగికదాడియత్నం కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ప్రతి గంటకు 49 అమానుష ఘటనలు జరుగుతున్నాయి. వీటిల్లో అత్యధికం బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే చోటు చేసుకోవడం గమనార్హం. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినప్పటికీ దాని అమలును వాయిదా వేసి మోడీ ప్రభుత్వం మహిళలకు ద్రోహం చేసింది. దేశంలో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలను బీజేపీ ప్రభుత్వం ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణిస్తున్నది. మైనార్టీలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఘర్షణలు పెంచుతున్నది. ముస్లింల ఇండ్ల కూల్చివేతలు ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభమై మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీలతో పాటు తెలంగాణ వరకు బుల్డోజర్లను ఉపయోగించింది. ఇటీవల మేడారం ఆదివాసుల జాతరలో మాంసం విక్రయాల్లో హలాల్ వివాదం సంఘ్ పరివార్ శక్తులు ముందుకు తెచ్చింది. మెదక్ జిల్లాలో మత ఘర్షణల్లో స్వయంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు లాఠీ పట్టుకొని స్వైర విహారం చేస్తూ మైనార్టీ హొటల్స్, హాస్పిటల్స్, దుకాణాలను ధ్వంసం చేశారు.

# రోగనిరోధకశక్తిలో సి విటమిన పాత్ర

ప్రతీ ఏటా ఏప్రిల్ 4న జాతీయ విటమిన్ సి దినోత్సవం జరుపు కుంటారు. ఈ దినోత్సవం ఆరోగ్యానికి విటమిన్ సి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడం, దాని ఆరోగ్య ప్రయోజనాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఏర్పాటైంది. విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం మరియు కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన



పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి. విటమిన్ సి యొక్క విస్తృత ప్రయోజనాలలో... రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగు పరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయ పడతాయి. అంతే కాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి. కాలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కాలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయ పడుతుంది. రక్త నాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణ మవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి. విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగు పరచడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి. వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది.

కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాస నాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది.విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది.విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: (స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ. విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను మరియు కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది.జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

# అణుకుంపటితో మానవాళికి ముప్పు

కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత సంస్కరణలు వేగవంతం చేసింది. ప్రధాని మోడీ అమెరికా కనుసన్నలలో నడుస్తున్నారు. అందులో భాగంగానే అణు విద్యుత్ ప్లాంట్‌కు 2 వేల ఎకరాల భూమిని కేటాయించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్టానికి హుకుం జారీచేసింది. నాడు శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ తీర ప్రాంతంలో అణు విద్యుత్ కేంద్రానికి అడుగులు వేస్తే నేడు అనకాపల్లి జిల్లాలో మరో అణు విద్యుత్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అందులో 2800 మెగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ప్రకటించింది. ఇది కూడా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్.టి.పి.సి) ఆధ్వర్యంలో జరుగుతుంది. చేతికి మట్టి అంటకుండా సరికొత్త నాటకాన్ని కేంద్ర ప్రభుత్వం మొదలెట్టింది. అణు విద్యుత్ ప్లాంట్ వల్ల తలెత్తే పరిణామాలు, జరిగే ప్రమాదాలతో మానవాళికి ఎలాంటి ముప్పు వాటిల్లుతుందనేది ప్రపంచ ప్రజలకు అవగాహన వుంది. ప్రపంచంలో అణు విద్యుత్ ప్లాంట్ల ప్రమాదాలు చాలా విధాలుగా జరిగాయి. వాటి ప్రభావాలూ తీవ్రంగా ఉన్నాయి. ముఖ్యంగా మూడు ప్రధాన అణు ప్రమాదాలు చరిత్రలో గుర్తించబడ్డాయి. ఇవి 1. చెర్నోబిల్ ప్రమాదం (1986, సోవియట్ యూనియన్ ప్రస్తుత ఉక్రెయిన్), 2. త్రీ మైల్ ఐలాండ్ ప్రమాదం (1979, అమెరికా), 3. ఫుకుషిమా ప్రమాదం (2011, జపాన్). చెర్నోబిల్ ప్రమాద ప్రభావం వల్ల రెండు లక్షల మంది వరకు మరణించి ఉండవచ్చని అంతర్జాతీయ పర్యావరణ సంస్థ గ్రీన్ పీస్ నివేదిక పేర్కొంది. లక్షలాది మంది ఆరోగ్య సమస్యలకు (క్యాన్సర్, జనన లోపాలు) గురవగా, భారీ స్థాయిలో భూమి, నీరు కలుషితమైంది. త్రీ మైల్ ఐలాండ్ ప్రమాదంతో అణు విద్యుత్‌పై ప్రజల్లో భయం పెరిగింది. అమెరికాలో అణు ప్లాంట్ల నిర్మాణం మందగించింది. రేడియేషన్ వల్ల ఆరోగ్య సమస్యలు (క్యాన్సర్, జనన లోపాలు) తలెత్తాయి. భూమి, నీరు, గాలి కలుషితమయ్యాయి. వేలాది మంది ఇళ్లు వదిలిపెట్టి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫుకుషిమా ప్రమాదం వల్ల వేల మంది ఆ స్థలం విడిచి వెళ్లాల్సి వచ్చింది. ఫలితంగా జపాన్ అణు విద్యుత్ వ్యూహంలో మార్పులు చేసుకుంది. అణు విద్యుత్ ప్లాంట్ ఎంత ప్రమాదకరమైనదో అంతర్జాతీయ ఘటనలు తెలియజేస్తున్నాయి. ఐస్‌లాండ్, చెర్నోబిల్, ఫుకుషిమా ప్రమాదాలు అనేక గుణపాఠాలు నేర్పుతున్నాయి. ఇలాంటి ఉదంతాల తరువాత 22 దేశాలలో 108 అణు విద్యుత్ ప్రాజెక్టులు నిలిపివేశారు. ఒక మెగా వాట్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌కు 20 కోట్ల నుండి 25 కోట్ల వరకు పెట్టుబడి అవుతుంది. 2800 మెగావాట్ల పవర్ ప్లాంట్‌కు సుమారు 50 వేల కోట్లు అవసరం అవుతుందని అంచనా. అందరూ వద్దనుకుంటే భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎందుకు పెట్టాలని అనుకుంటున్నారు? తీర ప్రాంతంలో అణు విద్యుత్ కేంద్రాలకు ఇక్కడ ప్రభుత్వాలు మొగ్గు చూపుతున్నాయి. ఒకవైపున పర్యావరణానికి మరొకవైపున ప్రజలకు భద్రత లేని అణు విద్యుత్ ఎవరికోసం? కొన్ని రాష్ట్రాలు అణు విద్యుత్‌ను వ్యతిరేకిస్తుంటే ఆంధ్ర పాలకులకు అంత భ్రమలు ఎందుకు? మొన్న కొవ్వాడ నేడు అనకాపల్లి కేంద్రాలుగా అణు విద్యుత్ ప్లాంట్ పెట్టాలని ఆలోచనలు ఎందుకు వస్తున్నాయి. కరెంట్ చార్జీలు తగ్గుతాయా అంటే అది కూడా కాదు. యూనిట్ విద్యుత్ ధర రూ.12 నుండి రూ.15 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ప్రపంచంలోనే అణు విద్యుత్ వాటా 17 శాతం నుండి 10 శాతం తగ్గినట్లు నివేదికలు చూపుతున్నాయి. ప్రపంచ దేశాలు అణు విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలన్న ఆలోచనలను విరమించు కుంటున్నాయి. భారత పాలకులకు మాత్రం ఏమీ పట్టనట్లు వుంది. కేవలం కార్పొరేట్ కంపెనీలకు దేశ భద్రతను అప్పజెప్పే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగా అణు కుంపటి ముందుకు వచ్చింది.ఇక్కడ గమనించాల్సిన ప్రధాన అంశం ఏమిటంటే, ఆర్థిక, సాంకేతిక వంటి అన్ని రంగాల్లోనూ బాగా అభివృద్ధి చెందిన అమెరికా, రష్యా, జపాన్ లాంటి దేశాలే అణు విద్యుత్ ప్లాంట్లను తట్టుకోలేక పోయాయి. ఇప్పటికీ వాటి ప్రభావాలను ఎదుర్కొంటున్నాయి. అలాంటిది మన లాంటి దేశం ఏ చిన్నపాటి అణు ప్రమాదాన్నైనా తట్టుకోగలదా? అణు విద్యుత్ ఉత్పత్తిని అనేక దేశాలు క్రమేణా నిలుపుదల చేస్తుండగా%ొ% అణు రియాక్టర్లు అమ్ముడు పోకపోవడంతో, వాటి ఉత్పత్తిదారులైన ముఖ్యంగా అమెరికా బహుళ జాతి సంస్థల లాభాల కోసమే ఉత్తరాంధ్రను డంపింగు యార్డుగా మార్చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విలువైన ప్రాంతం ఉమ్మడి విశాఖ. ఆర్థిక రాజధానిగా చెప్పుకుంటున్న పాలకులు ఈ ప్రాంత రక్షణలో చిత్తుశుద్ధి చూపించడంలేదు. అణు విద్యుత్ ప్లాంట్‌కు అనుమతులిస్తే గాలి, నీరు, పర్యావరణం తీవ్ర కలుషిత మౌతుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో దేశభద్రతకు సంబంధించి ఈస్టర్ నేవల్ కమాండ్, ఎన్ఎఒబి, బార్క్, డాక్ యార్డు, వైజాగ్ స్టీల్‌ప్లాంట్, షిప్ యార్డు, విశాఖ, గంగవరం పోర్టులు, ఎన్‌టిపిసి, ఫార్మా పరిశ్రమలు, ఎస్ఇజెడ్ వంటి కీలక పరిశ్రమలున్నాయి. అణు ప్రమాదం సంభవిస్తే క్షణాల్లో ఈ ప్రాంతం విధ్వంసం అవుతుంది. అణు ప్రమాద తీవ్రత 80 కిలోమీటర్ల వరకు వుంటుందని పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. 30 కిలో మీటర్ల పరిధిలో అణు ధార్మిక ప్రభావం వుంటుంది. సాంప్రదాయ మత్స్యకారులు ఇప్పటికే ఫార్మా పరిశ్రమల వల్ల తమ వృత్తి కోల్పోతున్నారు. ప్రాజెక్టు చుట్టూ ఒక కిలోమీటరు పరిధిలో నిషేధిత ప్రాంతంలో ప్రజలు నివశించకూడదు. ప్రాజెక్టు చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకూడదు. 16 కిలోమీటర్ల పరిధిలో ప్రమాదం జరిగితే అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ నుండి ప్రజలను తరలించి పురావాసం కల్పించడానికి నిరంతరం తయారై వుండాలి. ప్రమాదం జరిగితే రియాక్టర్లు తయారైన సంస్థల నుండి ఇవ్వకుండా%ొ%రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారాలు చెల్లించాల్సి వుంటుంది. క్యాన్సర్, ఎక్యూట్ రేడియేషన్ సిండ్రోమ్, ఎనీమియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. ఇప్పటికే దేశంలో అనేక ప్రమాదాలు జరిగాయి. 1984 భోపాల్‌లో గ్యాస్ లీకైన ప్రమాదంలో వేలాది మంది ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో అక్కడ బాధపడుతున్నారు. 2020లో విశాఖ ఎల్జీ పాలిమర్స్ విషవాయువు లీకేజీ ప్రమాదం ఎంత విషాదం సృష్టించిందో మనందరికీ విదితమే. 2024 ఆగష్టు 21న అచ్యుతాపురం ఎస్ఇజెడ్ లోని ఎసెన్సియా ఫార్మా ప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించగా 39 మంది క్షతగాత్రులయ్యారు. బ్రాండిక్స్ వస్త్ర పరిశ్రమలో విషవాయువుల లీకేజీతో 500 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. దీనిని ఎన్‌జిటి సుమోటోగా స్వీకరించి వారికి పరిహారం ఇవ్వాలని చెప్పినా కోర్టుకెళ్లి పరిహారం చెల్లించకుండా ఎగ్గొటింది. ఈ ప్రాంతంలో ఎప్పుడు ఏ పరిశ్రమలో ఏ రియాక్టర్ పేలుతుందో తెలియని ప్రమాదాలు ఇక్కడ పొంచి వున్నాయి. ఈ ప్రమాదాల వల్ల కలిగే నష్టాన్ని పూడ్చుకోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని అనుభవాలు తెలియజేస్తున్నాయి.కేంద్ర విద్యుత్ చట్టం 2020ని అమలు చేయాలి.

లేదంటే కేంద్ర గ్రాంట్ నిలుపుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తిరస్కరిస్తున్నాయి. అణు విద్యుత్ ప్లాంట్‌ను అనకాపల్లి తీరంలో పెట్టాలనే వార్త ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో ముఖ్యంగా ఉమ్మడి విశాఖ ప్రజల్లో అలజడి రేకెత్తిస్తోంది. ఒక వైపున విద్యుత్ పెంపు కోసం సోలార్, విండ్, గ్రీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌లతో పర్యావరణ, కాలుష్య రహిత ప్రత్యామ్నాయ మార్గాలు అనేకం ఉండగా అణు కుంపటి ఎందుకు తీసుకొస్తున్నట్లు? పాలకులు ఎవరి ప్రయోజనాల కోసం వున్నారో చెప్పాలి? ఆంధ్ర రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధించింది. ప్రజల ప్రయోజనాలు, దేశ భద్రత, ప్రజల ఆరోగ్య-జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని అణు విద్యుత్ ప్లాంట్లకు భూములు కేటాయించవద్దు. అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు విరమించుకోవాలి.

# ధీరోదాత్త వనిత సునీత

ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో -అనాటమిస్ట్. ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది. ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62 గంటల 6 నిమిషాలు అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళా వ్యోమగామి. నాసా సంస్థ సర్వకాలిక స్పేస్ వాక్ జాబితాలో ఆమెది నాల్గవ స్థానం. విలియమ్స్ మూడు అంతరిక్ష యాత్రలలో 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. జూన్ 1998లో నాసా వ్యోమగామిగా ఎంపికైన సునీతకు ఆగష్టు 1998లో శిక్షణ మొదలైంది. తన మొదటి అభియానం తర్వాత, ఆమె ఆస్ట్రోనాట్ ఆఫీస్ సహాయక అధికారిగా పదవి చేపట్టారు. అటుపై ఆమె ఎక్స్‌పెడిషన్ 32లో ఫ్లైట్ ఇంజినీర్‌గా, ఎక్స్‌పెడిషన్ 33లో అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ కమాండర్‌గా దీర్ఘకాలిక మిషన్‌కు మద్దతునిచ్చారు. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5, 2024న బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో దాని మొదటి సిబ్బందితో కూడిన విమానాన్ని ప్రయోగించారు. జూన్ 6న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట్లో దాదాపు ఒక వారం పాటు ఈ అంతరిక్షయానం కొనసాగుతుందని భావించినప్పటికీ, వారి స్టార్లైనర్ మిషన్ బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సూల్లో సమస్యల కారణంగా ఈ అభియానం తొమ్మిది నెలలకు పైగా పొడిగించవలసి వచ్చింది.

అందుచేత వారు తిరిగి రావడంలో ఆలస్యం జరిగింది. స్టార్లైనర్ సిబ్బంది లేకుండా తిరిగి రావాలని నాసా సంస్థ నిర్ణయించిన తర్వాత, ఈ ఇద్దరు వ్యోమగాములు ఎక్స్‌పెడిషన్ 71/72 సిబ్బందిగా మారారు. మార్చి 2025లో స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూతలానికి క్షేమంగా తిరిగి వచ్చారు.వారి మిషన్ అనుకున్న వ్యవధి కంటే చాలా ఎక్కువగా విస్తరించినప్పటికీ విలియమ్స్, విల్మోర్ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వారు 900 గంటలకు పైగా పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమై, 150కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు. జీవవ్యవస్థలపై సూక్ష్మగురుత్వాకర్షణ ప్రభావాలను అధ్యయనం చేయడం, దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణానికి కొత్త సాంకేతికతలను పరీక్షించడం వారి ముఖ్యమైన అధ్యయనాలలో కొన్ని. వారి ముఖ్యమైన ప్రయోగాలలో ఒకటి యూరోపియన్ ఎన్హాన్స్‌డ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్సైజ్ డివైస్ (ఈ4డి) ని పరీక్షించడం. ఇది సైక్లింగ్, రోయింగ్, రెసిస్టెన్స్ వ్యాయామాలను మిళితం చేస్తుంది.ఇది వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కండరాలు, ఎముకలు దృఢత్వాన్ని కోల్పోవటం గురించిన వారి పరిశోధన భవిష్యత్‌లో అంతరిక్షయానాలకు కీలకం అవుతుంది. వ్యోమగాములు భూమి మీదకు తిరిగి వచ్చాక 'వాస్కులర్, కార్డియో రీకండిషనింగ్' చేయించుకోవలసి ఉంటుంది. వ్యోమగాముల శరీరం మైక్రోగ్రావిటీలో ఉండటానికి అలవాటు పడటం చేత, తల తిరుగుతున్నట్లు, లేవడానికి ఇబ్బందిపడుతున్నట్లు అనిపిస్తుంది' అని నాసాకు చెందిన స్టీవ్ స్టిచ్ మీడియాతో అన్నారు. సాహసనారి కల్పన కల్పన తొలి భారతీయ అమెరికన్ వ్యోమగామి. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళ. ఆమె తొలిసారిగా 1997లో స్పేస్ షటిల్ కొలంబియాలో మిషన్ స్పెషలిస్ట్ పదవిలో ప్రైమరీ రోబోటిక్ ఆర్మ్ ఆపరేటర్‌గా ప్రయాణించారు. కల్పనా చావ్లా పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు.

# గనుల తవ్వకం పర్యావరణానికి నష్టమే!

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి. యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలిపోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం. భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. మరోవైపు, గనుల తవ్వకం కూడా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతేకాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. జీవవైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం.ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మందుపాతరల గురించి అవగాహన పెంచుకోవడం, ఈ సమస్యపై పోరాడటానికి కలిసి రావడం చాలా అవసరం.

# వెలికట్ట క్రాస్ రోడ్డులో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



కొండపాక ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): ప్రజలను పోరాటయోధులుగా తీర్చి దిద్దిన గొప్పధీశాలిదొడ్డికొమురయ్యఅన్నారు కొండపాక మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్ కురుమ.దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజు వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద కొమురయ్య చిత్ర పాఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు,సీనియర్ నాయకులు రెడ్డిమైన రవీందర్ లతో కలిసి మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా అతి చిన్న వయసులోనే పోరాడిన సాయుధ యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా యుద్దాలు చేసి నెగ్గగాలమా అనే భయాలను లెక్కచేయకుండా,విప్లవాత్మకంగా పోరాడి, యుద్దాల్లో ప్రజలను భాగస్వాములను చేసస్తూ వారిని గొప్ప యోధులుగా తయారుచేసిన గొప్ప ధీశాలి అని కొనియాడారు.ఈ పోరాటల్లో ఆయన మరణానంతరం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడి నిజాం తలవంచక తప్పలేదన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన స్ఫూర్తితో ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావించింది అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలం శివ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్లు కొయ్యడ వెంకటేశం,గజ్వేల్ సుదర్శన్, యూత్ అధ్యక్షులు వేముల బాబు, ఉపాధ్యక్షులు మేరుగు ప్రభాస్, త్రినేష్, ప్రవీణ్, నరేష్, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు

# నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి) నేడు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు కాటారం,మహాముత్తారం, మలహర్ రావు,మహాదేవపూర్, పలిమెలకు మండలాలకు సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాటారం లోని బి ఎల్ ఎం గార్డెన్స్ లో మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేయగా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమానికి మండలాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని కోరారు.

# యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్ ను కలిసిన నూనె కుమార్



కొండపాక ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ ను గురువారం రోజు హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న సమయంలో నాగులబండవద్దనున్న హరిత హెూటల్లో బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కలిసి శాలువా కప్పి, బొకే అందజేస్తు శుభాకాంక్షలు తెలిపాడు.ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడే, సేవా దృక్పథం గల చింతల రవీందర్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం చింతల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సాధించడంతో పాటు యాదవ జాతి అభ్యున్నతికి అహర్నిశలు దృఢ సంకల్పంతో కృషి చేస్తానని తెలిపారు.త్వరలోనే జిల్లాలు, మండలాలు, గ్రామాల వారిగా పటిష్టమైన కమిటీలను వేసి తెలంగాణ రాష్ట్రంలో యాదవ సంఘాన్ని బల పరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిల్ల ఐలయ్య యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు రాము యాదవ్, జిల్లా నాయకులు మీసం నర్సింలు యాదవ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి




నారాయణపేట టౌన్ ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి) నారాయణపేట నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వార్థంగా పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధితో పాటు, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్లాట్లు ఇచ్చే విధంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తున్నామని తెలిపారు. దీనితోపాటు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో చదువుకు దూరమైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం, పేదల వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రెస్ క్లబ్ కు టీవీ కుర్చీల అందజేత

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి టీవీ, కుర్చీలు ఫ్యానును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, తిప్పన్న, శివరాజ్, నరసింహనాయుడు, వై.సంతోష్, హనుమంతు, అశోక్, నందకుమార్, చామకూర నగేష్, ఐజేయు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను, హెల్త్ కన్వీనర్ గద్వాల సంజీవ్ ప్రకాష్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ హర్షనీయం..



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకం అమలు సందర్భంగా అయ్యప్ప గుట్ట 5వ వార్డులో గల రేషన్ షాప్ వద్ద కోరుట్ల పట్టణంలోని హాలో రేషన్ షాపులలో లబ్ధిదారులతో కలిసి ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో కరోనా మహమ్మారి మనదేశంలో చొరబడ్డ రోజుల్లో దేశ ప్రజలు మధ్యతరగతి దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదలు పని లేక ఆకలితో ఏ ఒక్క పౌరుడు ఆకలి చావుకు గురికావద్దని ఒక మహా ఆలోచనతో ఆరు సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉచితరేషన్ పంపిణీ పథకాన్ని తీసుకొచ్చారని కరోనా తర్వాత కూడా ఆ పథకాన్ని అలానే కొనసాగిస్తూ ఉన్నారని ఇప్పుడు ఆ బియ్యాన్ని సన్నబియంగా మనకు అందజేస్తున్నారని ప్రతి పేదవాడు సన్న బియ్యంతో కడుపునిండా ఆహారం తీసుకోవాలనేదే మోడీ యొక్క గొప్ప ఆలోచన విధానమని అలాంటి నాయకుడు మనకు ప్రధానంగా ఉండడం ప్రతి భారతీయ పౌరుడు గర్వించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదవేణి మహేష్ ఇట్యాల నవీన్ సౌరు పాక రమేష్ ఎర్ర రాజేందర్ సాగిడే మహేష్ తైదాల ప్రశాంత్ వాసం లోకేష్ కట్ట శివ శంకు రమేష్ భారతీయ జనతా పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పేదల కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి

బిజినాపల్లి రూరల్ :-



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి)పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఎమ్మెల్యే కూచికుల్ల రాజేష్ రెడ్డి ఆదేశానుసారం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని ఒక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియాన్ని పంపిణీ చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం మంచిగా ఉండేవి కావని, రేషన్ బియ్యం పేరుతో గత పాలకులు దందాలు చేశారని అన్నారు. ప్రతి పేదోడు కడుపునిండా తినాలని ఆలోచనతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలు, సంపన్నులు అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి సన్నబియ్యం పథకాన్ని సద్వినియం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేందర్, రాజేందర్ రెడ్డి, బురయ్య, జంగయ్య, రేషన్ డీలర్ చోటే ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యంగా పరిరక్షణ మన అందరి బాధ్యత...

: కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3,(వుదయం ప్రతినిధి ),రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10, 11,12 డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏవిధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియా బేగం, కడియాల ఇందిర, శ్రీనివాస్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, ఏలూరు సత్య(నాని), కృష్ణమ రాజు, శ్రీశైలం యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, విజయ్,

వర్మ రాజు,రమేష్, శ్రీనివాస్ రాజు (మీసాలరాజు),లింగాల గంగాధర్, రాజి రెడ్డి, ఫణి, పంగా శ్రీనివాసరావు,

ఏనుగుల మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, ప్రవీణ్, రాంచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) మధిర మండలం సిరిపురం గ్రామంలో గురువారం వెదుళ్ళ వెంకటేశ్వర్లు శ్రీ లక్ష్మల కుమారుడు మణికంత, కుమార్తె ఉమాల నూతన పంచలు, ఓణీల ఫంక్షన్ కు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, కనకపూడి సులేమాన్, నంబూరి పాపయ్య, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, కంభంపాటి సునందరావు,రాయపూడి ప్రసాద్ విశ్వనాథం తదితరులు

# వాకర్ సభ్యుడికి 11వేల రూపాయల ఆర్థిక సహాయం



కోదాడ రూరల్ సూర్యాపేట ఏప్రిల్ 3(వుదయం) కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన బాలెబోయిన సైదులు తల్లి కొద్దిరోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకున్న జడ్పీహెచ్ఎస్ వాకర్స్ క్లబ్ సభ్యులు సైదులు కుటుంబానికి 11వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దపల్లి, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు.



పరకాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం దామెర మండలం ల్యాదల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ అండ్ మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ ఉమెన్ సెంటర్ పనులను జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ... మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్కిన్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని తద్వారా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రొడక్ట్స్ ని తయారు చేయగలుగుతామని అన్నారు. ల్యాదల్లలో సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఆత్మకూరు,దామెర, నడికూడ, పరకాల రూరల్ %డ%టౌన్ మహిళలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రతి ప్రతి ఇంట్లో ఒకరికి ఉపాధి అవకాశాలు పొందుతారని, త్వరలో దామెర మండల కేంద్రంలో డైరీ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని,అలాగే నిరుద్యోగ యువతకి ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

# శ్రీలక్ష్మీ నృసింహుని సేవలో శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామిజీ



ధర్మపురి ఏప్రిల్ 03(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు గురువారం శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామిజి విరూపాక్ష మఠం అనంతపూర్(ఆంధ్ర)దత్తాత్రేయ మహా సంస్థానం స్వామి వారిని దర్శించుకోడానికి రాగా వీరికి దేవస్థానం వక్షాన పూర్ణకుంభంతో మేళతాళాలతో అర్చకులు, వేదపండితులు ఘన స్వాగతం పలికారు. పిదప ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి సంకటాల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు రమణయ్య,నంబి. నరసింహ మూర్తి ,చక్రపాణి వామనాచార్య , చక్రపాణి కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సిబ్బంది ,అర్చకులు పాల్గొన్నారు.

# యువ వికాసం పథకం దరఖాస్తులకు గడువు పెంపు

కొండపాక ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక తోడ్పాటు అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువ వికాసం పథకానికి ఈ నెల 14వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచినట్టు కొండపాక మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ,ఏబిసి ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీకి చెందిన వారు ఆన్లైన్లో గాని ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకొని, దరఖాస్తుల తో పాటు సంబంధిత పూర్తి పత్రాలను మండల ప్రజా పరిషత్ ప్రజా పాలన సేవ కేంద్రంలో గడువు లోగా అందజేయాలని తెలిపారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఊరుకొండ పేట ఘటన అత్యంత బాధాకరం
- బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఏప్రిల్ 03 వుదయం ప్రతినిధి ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా : మహబూబ్నగర్ నియోజకవర్గం ఊరుకొండ మండలం లోని ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరగడం అత్యంత బాధాకరమైన విషయం అని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలయాల వద్ద కూడా మహిళల కు రక్షణ లేకుండా పోతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఘటనపై నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## -మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం



లక్షెట్టిపేట, ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం అన్నారు. గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రవీణ్ ఇంటీరియల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రంను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం మాట్లాడుతూ... ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణానికి వివిధ గ్రామాల నుంచి పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. అనంతరం చలివేంద్రం దాత నల్లపు ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటీరియల్ ప్రొప్రైటర్ నల్ల ప్రవీణ్, రామ్ దేని పెద్ద వెంకటేష్, మేడిపల్లి స్వామి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని చిన్న వెంకటేష్, చిన్నా రమేష్, గుత్తికొండ శ్రీధర్, సురేష్ నాయక్, బాణాల రమేష్, సూరం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

## సివిల్ సప్లై మేనేజర్ త్రినాధకు వినతి పత్రం అందజేసిన జీసీసీ హమాలి వర్కర్స్



ఏప్రిల్ 3 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట జిసిసి హమాలీ కార్మికుల పనికి సంబంధించి ఎగుమతి దిగుమతి రేట్లు తగ్గించకూడదని పని యధావిధిగా ఉండేటట్లు చూడాలని కోరుతూ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ త్రినాథ్ బాబు కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిసిసి హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారంఅందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు హమాలి యూనియన్ నాయకులు భోగ్యం సత్యం, శ్రీను, వీర్రాజు, ప్రసాదు మారేషు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన శంబిపూర్ కృష్ణ...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3,(వుదయం ప్రతినిధి )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,39,000/- సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సంబంధిత 15 మంది లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేష్, లబ్ధిదారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల జిల్లా ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగించాలి!

- సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య
- ఘనంగా దొడ్డి కొమురయ్య 98 వ జయంతి
- వేదిక రిటైర్డ్ ఉద్యోగులు భవన్



ములుగు, ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి) : ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ఉద్యోగుల భవన్ లో సామాజికన్యాయ వేదిక సమావేశానికి జిల్లా అధ్యక్షులు. పోరిక శ్యామల్ నాయక్ అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ కడ వెండి గ్రామంలో విశ్నూర్ రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ అగడాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమానికి చేయూత అందించిన దొడ్డి మల్లయ్య కొమురయ్య నల్ల నరసింహా రెడ్డి వారి నేతృత్వం లో బాంచన్ బతుకులు మాకొద్దు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కోసం పోరాటంలో బాగంగా జరిగిన ర్యాలిపై జానకమ్మ గుండాలుజరిపిన కాల్పులలో మొదటి వరుసలో నిలిచిన దొడ్డి కొమురయ్య తుపాకి గుళ్ళకు బలియై న వీరుడు దొడ్డి కొమురయ్య అని సాంబయ్య యాదవ్ కొనియాడారు అప్పటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎర్రజెండాలు ఎగురవేసిన గ్రామం కడ వెండి మొదటి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య నాయకత్వం ప్రజలు తిరుగబడి బానిస బతుకులు మాకొద్దు అంటూ విష్ణూర్ దొర రాం చంంద్రా రెడ్డి జనకమ్మలని ప్రజలు తరిమి కొట్టినట్లు గా కుల సంఘాల అన్ని కలిసి అగ్రకులాల కు వ్యతిరేకంగా దళిత బహుజన రాజ్యాధికారంకోసం పోరాటం చేయాలని సాంబయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు దామే రూప్పుల మధు స్వామి, బాలాజీ నాయక్, తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, జిల్లా అధ్యక్షులు మాదం. సాగర్ యాదవ్, ములుగు జిల్లా అధ్యక్షులు పాల్తీయ శ్యామ్ నాయక్, పేరుకసంఘం పెట్టం మల్లికార్జున్, బాలుగు ఐలయ్య, మామిడి నటరాజ్, నాయక పోడుసంఘం బొల్లెం సారయ్య, మున్నూరు కాపుసంఘం సంజీవ రావు, బీట్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుకుంటేనే స్పందిస్తారా.?



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్03(వుదయం ప్రతినిధి)అడ్డుకుంటేనే స్పందిస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు కుదురుపల్లి గ్రామస్తులు గురువారం జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామస్తులు ఇసుక లారీలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. గత నెల రోజులుగా ఇసుక లారీలతో వస్తున్న దుమ్ము ధూళి తో అనేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులను విన్నవించుకున్నా పట్టించుకోలేదని చేసేదేమీ లేక ఇసుక లారీలను అడ్డుకున్నామని దీంతో స్పందించిన సంబంధిత శాఖ అధికారి ఆగమేఘాల మీద వచ్చి రోడ్డుపై దుమ్ము లేవకుండా నీటిని కొట్టిస్తానని ట్యాంకర్ ద్వారా నీటిని కొట్టించడంతో గ్రామస్తులు ఆందోళన విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో అడ్డుకుంటేనే స్పందిస్తారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అంటూ అధికారిని గ్రామస్తులు ప్రశ్నించిన్నట్లు దీంతో అధికారి ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని మాట మాట ఇచ్చారని తెలిసింది లేనిచో ప్రజలంతా కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించినట్లు తెలిసింది.?

# తెలంగాణ అంబేద్కర్ సంఘం తిమ్మాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

- గౌరవ అధ్యక్షుడిగా గూడెం శ్యామ్, అధ్యక్షుడిగా దామెర తరుణ్, ప్రధాన కార్యదర్శిగా గూడెం నాగరాజ్ ఏకగ్రీవ ఎన్నిక
- అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలు, జిల్లా కోకన్వీనర్ రాజమౌళి పిలుపు



హనుమకొండ, ఏప్రిల్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) : హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గూడెం శ్యామ్, అధ్యక్షుడిగా దామెర తరుణ్, ఉపాధ్యక్షుడిగా గూడెం దినేష్, ప్రధాన కార్యదర్శి గూడెం నాగరాజు, సంయుక్త కార్యదర్శి వెల్తురు ప్రశాంత్, కోశాధికారి గూడెం దినేష్, కమిటీ సభ్యులుగా తాళ్ల పెల్లి రంజిత్ గౌడ్, మడిపల్లి రమేష్, శ్రీరాముల కృష్ణమూర్తి, సందెల శ్రీకాంత్, గూడెం లింగయ్య, వెల్తూరి గణేష్, గాజుల రమేష్, కానుకుంట్ల శంకరాచారి, దుర్శనపు రాజమౌళి, పసుల జగదీష్, మూల బాలకృష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలు, జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళిలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మైనారిటీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

హైదరాబాద్,ఏప్రిల్03(వుదయం పతినిధి): ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలోని జిల్లాలోని మైనారిటీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ వరకు ఉన్న దరఖాస్తు గడువును ఈనెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించడంలో ఏదైనా సమస్యలు తలెత్తినట్లయితే మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయంలో ఆఫ్ లైన్ దరఖాస్తు ఫారం ను పొంది సమర్పించవచ్చని తెలిపారు. ఒక రేషన్ కార్డులో ఉన్న ఒకే లబ్ధిదారునికి ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయేతర కార్మికుల అర్హత వయసు జూలై 2025 నాటికి 21 నుండి 55 సంవత్సరాలు, ఇతర రంగాలకు చెందిన వారి వయోపరిమితి 21 నుండి 60 సంవత్సరాలు ఉండాలని, గ్రామీణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 50 వేల వరకు ఉన్న మొత్తాలపై 100 శాతం రాయితీ, 1 లక్ష రూపాయల వరకు 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం, 2 లక్షల రూపాయల వరకు 80 శాతం రాయితీ, 20 శాతం బ్యాంకు రుణం, 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు / ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం (క్రైస్తవులు అయితే బాపిస్ట్ సర్టిఫికెట్/బి. సి.- సి, ముస్లిం, సిక్కులు, జైన్, పార్సి, బౌద్ధులు తమ మత పెద్దల ద్వారా జారీ చేసిన ధ్రువపత్రం), డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు సమర్పించాలని తెలిపారు. ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తు ప్రతిని సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి/మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆన్ లైన్ లో tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తులు సమర్పించవచ్చని, ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులు, నూతనంగా ఏర్పాటు అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించడం జరిగిందని, నూతనంగా ఏర్పడిన సంఘాల సమన్వయంతో సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని తెలిపారు. గోదాముల నిర్వహణ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల నిర్వహణ, ఇతర సంఘ విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా సహకార అధికారి మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు




గద్వాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) భరోసా సెంటర్ అనుబంధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ నిర్వహించారు. వేదింపులు, హత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు సత్వరమే అందించాలని అలాగే వేదింపులకు గురైన బాదితులు ధైర్యం గా ముందుకు వచ్చి పిర్యాదు చేసేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు భరోసా లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రములో సేవలు అందిస్తున్న భరోసా సెంటర్ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై జిల్లా ఎస్పీ గురువారం జిల్లా పోలీసు కార్యాలయం లోని సమావేశ హల్ నందు పోలీస్ అధికారులతో, భరోసాసెంటర్, అనుబంధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో, ఎన్ జి వో. లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు రక్షణగా పిల్లల పై జరిగే లైంగిక దాడుల నివారణ, నిరాదారణకు, దాడులకు గురైన మహిళలకు, బాలలకు అండగా ఉండడమే లక్ష్యంగా జిల్లాలో బరోసా సెంటర్ సేవలు అందించాలని, లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలు, బాలలు ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేసేటట్లు ప్రజలకు సంబంధిత శాఖల వారు అవగాహన కల్పించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలోప్మెంట్,హాత్యాచారం, బాలలపై లైంగిక వేదింపులు, దాడులు లాంటి కేసులు నమోదు అయినప్పుడు బాధితులను బరోసా సెంటర్ కు వెంటనే పంపించి స్టేట్మెంట్ రికార్డ్ చెయ్యాలని, ప్రతి కేసుకు, పిర్యాదుకు బరోసా ఆన్లైన్ నంబర్ ఇవ్వాలని అన్నారు. అక్కడ మెడికల్, న్యాయ సలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట బాధితులకు కల్పించడంతో పాటు కేసు ముగిసే వరకు సపోర్ట్ పర్సన్, లీగల్ అడ్వైసర్ అందుబాటులో ఉంటూ బాధితులకు బరోసా సెంటర్ అండగా ఉండాలనీ ఎస్పీ అన్నారు. బాధితులకు నేషనల్ మినరల్ ఫండ్ ద్వారా చదువు, వైద్యం ఇతర అవసరాలను సైతం తీర్చడం జరుగుతోందని, స్థానిక హాస్పటల్ సహాయంతో ఇన్ పేషెంట్ విభాగం ను ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.బరోసా లైన్ డిపార్ట్మెంట్స్,ఎన్ జి వో. లు సమన్వయంతో పని చేస్తూ బాధితులకు సెల్టర్ సైతం ఇవ్వడం జరుగుతోందని అన్నారు.బరోసా సెంటర్, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలని మానవ అక్రమ రవాణా, పిల్లల పై లైంగిక దాడులను నివారించాలని అన్నారు. బరోసా సెంటర్ యొక్క పని తీరు, విధి విధానాలపై అధికారులకు అవగాహన కల్పించడం తో పాటు ఇతర శాఖల వారు బరోసా సెంటర్ కు అదించాల్సిన సపోర్ట్ ను తెలియజేశారు. బాలికల పై భౌతిక దాడులను, హత్యాచారం దాడులను అడ్డుకోవడం లో పకడ్బందీ చర్యలు చేపట్టాలని చిన్నారులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.వేదింపులకు సంభందించి బాదితులు ధైర్యంగ పిర్యాదు చేయాలని కోరారు. బరోసా సెంటర్ కు జిల్లా స్థాయిలో అన్ని విభాగాల వారు అనుబంధంగా ఉంటూ సపోర్ట్ అందించాలని అన్నారు.ఎలోప్ మెంట్ కేసులు జరుగకుండా , వాటి వల్ల జరిగే నష్టాల పై ముందుగానే ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాలలు , కళాశాల లో కూడా అన్ని శాఖల వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ నిర్వహణలో పోలీస్, లైన్ డిపార్ట్మెంట్స్ శాఖల రోల్ ను తెలియజేశారు. భరోసా సెంటర్ కు సంబంధించి పొక్సో యాక్ట్ చట్టంలో కేసు నమోదు అయినప్పుడు బరోసా సెంటర్ లో బాధితుల స్టేట్మెంట్ రికార్డ్ చేయడంతో పాటు ఎస్ వో పి. ను అనుసరించి పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేసే క్రమంలో టెక్నికల్, ఇతర ఏవిడెన్స్ లను కలెక్ట్ చేసి పకడ్బందీ గా చార్జిషీట్ వేయడం ద్వారా నిందితులకు శిక్షా పడేందుకు అవకాశము ఉంటుందని అన్నారు.జిల్లా లో మహిళలు, బాలికలు , బాలల పై లైంగిక దాడులు అరికట్టేందుకు మనమందరం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొంటూ బాధ్యతగా పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి .ఎస్పి శ్రీ వై మొగులయ్య, ఆలంపూర్, గద్వాల్ , శాంతి నగర్ సిఐ లు రవి బాబు, టంగుటూరి శ్రీను, టాటా బాబు, ఏపిపి. రేచల్ సంజన , డి డబ్ల్యూ వో. సునంద, సి డబ్ల్యూ సి. ఛైర్ పర్సన్ సహ దేవుడు, భరోసా ఇంచార్జి ఎస్సై స్వాతి, సి డబ్ల్యూ సి. మెంబర్ శైలజ, డిసిపివో. నరసింహ,ఎల్ సి పి వో. శివయ్య,అర్ ఎమ్ వో. వృశాలి,ఎన్ జి వో.లు సాయి కుమార్, గిరిబాబు, సఖి సెంటరు ఇంచార్జి శోభ , భరోసా కో ఆర్డినేటర్ శివాని, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ప్రొబేషనరీ ఎస్సై లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జెగ్గారెడ్డికి రుణపడి ఉంటా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి)సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జెగ్గారెడ్డి కి రుణపడి ఉంటానని మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన తిప్పిర రవీందర్ అన్నారు గురువారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ గత కొద్దికాలంగా మెడ వెన్ను నొప్పి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకోవడానికి ఆర్థిక పరిస్థితి బాగాలేక అనారోగ్య సమస్య తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని అన్నారు గత నెల 28వ తేదీన హైదరాబాద్ లోని మినిస్టర్ కోటర్స్ కు తన సమస్యను తెలపడానికి వెళ్లగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జెగ్గారెడ్డి కనబడడంతో తను అనారోగ్య సమస్యతో బాధపడుతున్నానని వివరించడంతో వెంటనే మాజీ ఎమ్మెల్యే జెగ్గారెడ్డి స్పందించి చికిత్స కోసం 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు చికిత్స చేసుకోవడానికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటానని అన్నారు.

# వంటమనిషి కోసం దరఖాస్తు

అందోల్ , ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా సదాశివ పేట్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఒక వంట మనిషి మహిళా ఉద్యోగం ఖాళీగా ఉన్నందు వలన ఉద్యోగానికి ఆసక్తి గల వంటమనిషి కోసం ఈ నెల 7 వరకు దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం కస్తూర్బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ లలిత సెల్ నంబర్ 9133696309 సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలపడం జరిగింది

# స్టార్ యూనియన్ దై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ జీవిత బీమా సొల్యూషన్‌ను ప్రారంభం



హైదరాబాద్: స్టార్ యూనియన్ డాయి – ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎస్ యు డి, లైఫ్ , 2009 నుండి భారతదేశంలో నమ్మకమైన పేరు గాంచిన లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ, గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీ లో ఐ ఎఫ్ ఎస్ సి ఇన్సూరెన్స్ ఆఫీస్ స్థాపించి, తన గ్లోబల్ ఉనికిని విస్తరించింది. ఇది భారత్ యొక్క తొలి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం. ఈ వ్యూహాత్మక నిర్ణయంతో, ఎస్ యు డి, లైఫ్, తన ఆర్థిక సలహాలో నైపుణ్యం కలిగిన ప్రత్యేక పంపిణీ బృందం ద్వారా, విదేశీనివాసి భారతీయులు , భారతీయ మూలస్తంభాల వ్యక్తులు నివాసిత భారతీయులకు యు ఎస్ డాలర్ లో డెనొమినేటెడ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించేందుకు సిద్ధమైంది. ఈ విస్తరణ లో భాగంగా, ఐ ఎఫ్ ఎస్ సి తన ప్రారంభ అంతర్జాతీయ ఉత్పత్తి అయిన ఐ ఎఫ్ ఎన్ సి ఇంటర్నేషనల్ వెల్త్ క్రియేటర్ ను పరిచయముచేసింది. ఇది ఒక యూనిట్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ , ఇది జీవన బీమా రక్షణను మరియు సంపద సృష్టి అవకాశాలను అందించడానికి రూపొందించబడింది. ఈ వినూత్న ప్లాన్, పాలసీహోల్డర్లను ఐదు విభిన్న అంతర్జాతీయ నిధుల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రేరేపిస్తుంది, వీటిలో ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్య యు ఎస్ ఈక్విటీ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ గ్లోబల్ ఈక్విటీ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ యు ఎస్ ట్రెజరీస్ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ ట్రెజరీ ఫండ్ ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ కమోడిటీస్ ఫండ్ఉన్నాయి. ప్రతి నిధి, మారుతున్న ఆర్థిక లక్ష్యాలు మరియు ప్రమాదం స్వీకరించడానికి సరిపోయేలా రూపొందించబడింది. ఇది పిల్లల యొక్క అంతర్జాతీయ దేశీయ విద్య కోసం నిధులు సురక్షితం చేయడం, స్వర్ణ సంవత్సరాల కోసం ప్రణాళిక రూపొందించడం లేదా ఆర్థిక భద్రతా జాలాన్ని నిర్మించడం వంటి లక్ష్యాలను సాధించేందుకు ఈ ప్లాన్ లాభదాయకంగా ఉండే, మార్కెట్–లింక్డ్ పెట్టుబడుల విధానాన్ని అందిస్తుంది, ఇది సేకరించిన సంపద యొక్క స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తుంది. ఈ ముఖ్యమైన విస్తరణ సందర్భంగా, స్టార్ యూనియన్ డాయి – ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సి ఈ ఓ అభయ్ తివారీ గారు ఈ క్రింది విధంగా తెలిపారు, "మన గిఫ్ట్ సిటీ శాఖ ప్రారంభం ఐ ఎఫ్ ఎస్ సిఇంటర్నేషనల్ వెల్త్ క్రియేటర్ పరిచయం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సమాజానికి మన నిబద్ధతను బలపరుస్తున్నాయి. ఈ ప్రయత్నం యెన్ ఆర్ ఐ పై ఐ ఓ ఆర్ ఎల్ లకు ప్రపంచవ్యాప్తంగా విభజించబడిన పెట్టుబడుల ద్వారా జీవిత బీమా పరిష్కారాలు మరియు సంపద సృష్టించే అవకాశాలను అందిస్తుంది. వేము ఐ ఎఫ్ ఎన్ సి లో కొనసాగుతున్న ఆవిష్కరణలు విస్తరణల ద్వారా మా కస్టమర్లకు శాశ్వత ఆర్థిక భద్రతను సాధించేందుకు పనిచేస్తున్నాము."ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక చిరస్మరణీయ సందర్భం, ఐ ఎఫ్ ఎస్ సి యమ డి, సి ఓ అభయ్ తివారీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐ ఎఫ్ ఎస్ సినుండి సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ మైలురాయి ద్వారా, ఐ ఎఫ్ ఎస్ సిగ్లోబల్ కస్టమర్ బేస్‌కు సేవలు అందించడానికి ఒక ముఖ్యమైన అడుగు వేస్తోంది. అంతర్జాతీయంగా లింక్ చేసిన జీవిత బీమా పరిష్కారాలను అందిస్తూ, కంపెనీ మారుతున్న కస్టమర్ల ఆకాంక్షలతో సరిపోయే ఆర్థిక భద్రత మరియు వృద్ధి అవకాశాలను అందించడంపై తన నిబద్ధతను పునఃస్థాపించింది.

# రైతు రుణమాఫీ చేయాలి

**మహిళలకు 2500 ఇవ్వాలి**

**కొత్త పెన్షన్లు ఇవ్వాలి: సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు**



మధిర ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) సిపిఎం పార్టీ మధిర పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పడకంటి మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై సిపిఎం పార్టీ పోరాడుతుందన్నారు. రైతులు 2 లక్షల రూపాయల రుణమాఫీ కాక పెట్టుబడికి సకాలంలో సహాయం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అప్పుల బాధతో రైతుల ఆత్మహత్యలు ఆగటం లేదని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు పేద మహిళాలుకు 2500 ఇవ్వాలని కూలి భరోసా సంవత్సరానికి 12,000 ఇవ్వాలని. రైతులకు వ్యవసాయ కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్రేషియా చెల్లించాలని, అర్హులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ లో వెంటనే విడుదల చేయాలని వృద్ధులకు ఒంటరి మహిళలకు నాలుగు వేల రూపాయల పెన్షన్లు అమలు చేయాలని వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్లు అందజేయాలని డిమాండ్ చేశారు.

అతి తక్కువ వేతనాలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు పదివేల వేతనం పెండింగ్ బిల్లులు వెంటనే పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు మాత్రమే కూలీలు రైతుల సమస్యల పైన పేద ప్రజల సమస్యల పైన ఉద్యమాలు నిర్వహిస్తారని సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప మరొక మార్గం లేదని అన్నారు. పార్టీ మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు పడకంటి మురళి,

పాపినేని రామ నరసయ్య, మందడపు ఉపేంద్ర, ఓట్ల శంకర్రావు, వడ్రానపు మధు, గౌరరాజు ధనలక్ష్మి,పుచ్చకాయల కిషోర్ , కాలసాని కృష్ణ పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

## వడ దెబ్బ పై ప్రజలు కు అవగాహన కల్పించండి:డాక్టర్ బీ సాయి, పృథ్వి రాజ్ నాయక్





మధిర ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) పీహెచ్ సి దెందుకూరు ప్రాంగణం లో గురువారం ఉదయం ఆశాడే కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాలు మేరకు డాక్టర్ బి. సాయి, పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి పారా మెడికల్ సిబ్బంది గ్రామాల్లో, పట్టణము లో ఫీల్డ్ లెవెల్లో ప్రజలు కు వడ దెబ్బ ఎండా కాలం తీసుకో వలసిన జాగ్రత్త లు గురించి సంపూర్ణముగా అవగాహన కలిగించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫ్ సెర్ వీ వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఎండా కాలం అతి సారవ్యాది ప్రభల కుండా ప్రత్యేక ఏ పడ మిక్ బృందాలు ఏర్పాటు చేసి ఓ ఆర్ యస్ ను ప్రతి సెంటర్ లో అందుబాటులో వుంచినట్లు తెలియ పరిచ్చినారు. ఈ కార్యక్రమం లో పీహెచ్సి పరధి లో పని చేసే వైద్య లు పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ రామనవమి కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ చేసిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప

అలంపూర్ ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో ఈడిగోనిపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాల వివరాల పోస్టర్ను అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదోడ్డి దొడ్డెప్ప చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు బడేసాబ్, మద్దిలేటి, మైనర్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు





అలంపూర్ ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి)జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని కొదండాపురం గ్రామంలో,ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో,సన్న బియ్యం కార్యక్రమాలని అలంపూర్ శాసనసభ సభ్యులు విజయుడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ సింగల్ విండో అధ్యక్షులు ఈర్లదిన్నె రంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పదవ తరగతి పరీక్షలు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాలలో ఒకేషనల్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ ఒక ప్రకటన లో తెలియజేశారు. 395 విద్యార్థులకు 392 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 3 గ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగయ్యపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి , ఆదర్శ పాఠశాల గణపురం సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం లను సందర్శించారు. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు నిరంతరము విద్యుత్తు అందజేసిన విద్యుత్ శాఖ అధికారులకు, వైద్యం అందించినటువంటి వైద్య అధికారులకు, పోలీసు బందోబస్తు నిర్వహించిన పోలీసు శాఖకు, రెవెన్యూ అధికారులకు, జవాబు పత్రాలను పంపించినటువంటి పోస్టల్ శాఖ అధికారులకు, మున్సిపల్ అధికారులకు, పంచాయతీ శాఖ అధికారులకు పేరుపేరునా జిల్లా విద్యాశాఖ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





గద్వాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి, మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామానికి సంబంధించిన కళ్యాణి లక్ష్మి లను ఆడపడుచులకు చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగినది. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు,
నాయకులు ఉరుకుందు, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్, నారాయణ, యుగంధర్ గౌడ్, టిచర్ గోవిందు, మల్లేష్ గౌడ్, నర్సింహులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు వర్ష సూచన రైతులు జాగ్రత్తలు పాటించాలి.

**మండల ఏవో భోగ శ్రీనివాస్.**



ఖానాపురం ఏప్రిల్ 3 వుదయం ప్రతినిధి. గురువారం శుక్రవారం రెండు రోజులు వర్ష%శీ% పడే అవకాశం ఉన్నందున మండల రైతులందరూ పలు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ రెండు రోజులు వర్షం పడే ప్రభావం ఉన్నందున మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని మొక్కజొన్న ఎండుమిర్చి పంటలను

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నకిరేకల్, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామాంలో పీఎస్సీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 25 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు తిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రం ప్రారంభం

జుక్కల్, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు తోట ఆదేశాల మేరకు గురువారం మద్నూర్ మార్కెట్ లో పొద్దు తిరుగుడు పువ్వు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఏఎంసి చైర్మన్ సౌజన్య రమేష్. ప్రభుత్వ మద్దతు ధర క్వింటల్ కు రూ. 7280 మద్దతు ధర ఉందని, రైతులందరు ఏఎంసిలో వచ్చి పొద్దు తిరుగుడు గింజలను అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



అలంపూర్ ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన పలు వివాహ వేడుకలలో ముఖ్య అతిథిగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి)కర్నూలు జిల్లా కౌతాలం మండలం, బదినేహాల్ గ్రామానికి చెందిన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె శ్రేయ వేడ్స్ వివేకానంద్ విరూపాక్ష ల జి అర్ సి. కన్వెన్షన్ హాల్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ శాసనసభ సభ్యులు విజయుడు గురువారం వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సినియార్ నాయకులు వావిలాల రంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాల గ్రామాన్ని సందర్శించిన డీఎస్పీ పార్థసారథి

సూర్యాపేట,ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆయన అన్నారు. చట్టాన్ని అందరూ గౌరవించాలని ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించాలని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

మల్కాజ్‌గిరి, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారికి డివిజన్ల వారిగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి. అల్వాల్ డివిజన్‌లో ఆరుగురు లబ్ధిదారులు, వెంకటాపురం డివిజన్‌లో ఐదుగురు లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

## జీతాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

మేడ్చల్, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి):గత 4 నెలలుగా తమకు జీతాలు ఇవ్వడం లేదని తమకు పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ సిబ్బంది గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందికి స్థానిక మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు లింగం, నాయకులు జగన్ గౌడ్, వెంకటేష్లు మద్దతు తెలిపారు.

## బైరాపూర్ లో కొనుగోలు కేంద్రానికి ప్రారంభించిన ఏఎంసీ ఛైర్మన్

బాన్సువాడ, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): బైరాపూర్ లో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ సాయి శ్యామ్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ యమ రాములు, ఏఎంసీ డైరెక్టర్ రాంబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగల్ గౌండ, పందుల లక్ష్మయ్య, పండరి పటేల్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

బైరాపూర్ లో కొనుగోలు కేంద్రానికి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్
ఎల్లారెడ్డి, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి):బైరాపూర్ లో గురువారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సాయి శ్యామ్, ఏఎంసి వైస్ చైర్మన్ యమ రాములు, ఏఎంసి డైరెక్టర్ రాంబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగల్ గౌండ, పందుల లక్ష్మయ్య, పండరి పటేల్ రాందాస్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ

ఆందోల్, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం అందరూ తమకు నచ్చిన వివిధ విభాగాలలో ఉపాధి పొందాలనే ఉద్యేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా రాయికోడ్ మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సంబంధిత కౌంటర్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ఎంపీడీఓ షరీఫ్ గురువారం తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఫారంతో పాటు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు, ఫోటో జత చేసి ఇవ్వాలని సూచించారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

మానకొండూరు, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలో మండల కుర్మ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పినపాక, ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): కరకగూడెం మండలం గొల్లగూడెంలో రూ 20 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

# తెలంగాణ పోరాటవీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు...



మెట్ పల్లి ఏప్రిల్ 03 (వుదయం విలేఖరి): మెట్ పల్లి పట్టణ కురుమ సంఘం మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ రాజేందర్ లు కురుమ సంఘం అధ్యక్షులు పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని అలా అయితే పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని అలాగే ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే దొడ్డు కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని ఆయన జయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కురుమ సంఘ తరఫున చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘ గౌరవాధ్యక్షులు కోట రమేష్ సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న కోరే గంగాధర్ గడ్డం మల్లేష్ సంఘ కమిటీ నాయకులు కోట శ్రీనివాస్ కోట చిన్న నర్సింలు కోట శివయ్య కోట కుమార్ ఎర్రోళ్ల హనుమాన్లు గడ్డం చిన్న మల్లేష్ ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

# గుమ్లాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం...

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన ప్రజల ఉన్నతి కోసం కృషి చేస్తుందన్నారు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడప నిండా తినాలని సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఇట్టి సన్న బియ్యం పంపిణీ నీ రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తుందని సన్న బియ్యం పంపిణీలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు అదేవిధంగా గుమ్లాపూర్ గ్రామంలోని అంబేద్కర్ సంఘ భవనం యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి 2 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపల్లి సత్యం రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగని శంకర్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు సూరినేని అరుణ్ రావు ఉషాకోల పరమేశ్వర్ కొత్తపల్లి శంకర్ భైకం గంగమల్లయ్య మంద రంజిత్ మంద వెంకటేష్ కుర్మ రాజు అడ్లగట్టు సురేష్ మంకాళి రాజాం తెడ్డు గంగారాం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ...

## - జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు గురువారం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కోరుట్ల లోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయని నిర్ధారించుకున్నారు ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయిలాపూర్ లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ తరాల శంకర్ ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం హెల్త్ సూపర్వైజర్ ఇందివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి...

## - మాట తప్పని నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ 16వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో వార్డుకు సంబంధించిన రేషన్ షాపులో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం అనేది చాలా అభినందనీయమని తెలిపారు పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని అన్నారు సన్నబియ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి అజార్ చిట్యాల సందీప్ ఉయ్యాల శేఖర్ కండ్లే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల పాటు శ్రీరామనవమి ఉత్సవాలు...




మేట్ పల్లి ఏప్రిల్ 03 (వుదయం విలేఖరి): మెట్పల్లి మండలం వేంపేట గ్రామంలో శుక్ర శని ఆది మూడు రోజులు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు శ్రీ రామకృష్ణ సంకీర్తన మండలి 56 వార్షికోత్సవం శ్రీ సత్య నంద ఆశ్రమ పీఠాధిపతులు ఆచార్య శ్రీహరి తీర్థ స్వాముల ఆధ్వర్యంలో పలువురు పీఠాధిపతులు మహాత్ములు పాల్గొని సందేహం ఇవ్వనున్నారు ఉదయం భగవద్గీత పారాయణం తర్వాత హవనం 10 గంటల నుండి స్వామీజీల సందేశం సాయంకాలం నామ సంకీర్తనలు మహాత్ముల ఉపన్యాసాలు నిర్వహించబడును ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవం జరుపుకోబడును మెట్పల్లి పట్టణ పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందగలరని కోరారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభం...

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు తో పాటు కార్యదర్శి చంద్రశేఖర్ తీగల నరేష్ రెడ్డి ఎండి మొయినోద్దీన్ శ్రీరాముల రవి తీగల రాజారెడ్డి శృంగార రమేష్ నక్క రాజేశం నక్క శ్రావణ్ డీలర్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# బేగంపేటలో పిడుగుపాటుకు పాడి ఆవు మృతి.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన రైతు గడ్డమీది ఉప్పలయ్యకు సంబంధించిన పాడి ఆవు గురువారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందింది. సుమారు 80,000 రూపాయల విలువైన ఆవు మృతి చెందడంతో రైతుకుటుంబ రోదిస్తున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి..



పరకాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార యోధుడు, మొగలుల దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు, తెలంగాణ ప్రాంత ఐకమత్యాన్ని కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక కులానికో మతానికో కాకుండా తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాని కాపాడిన వీరుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై ఉండాలని కోరారు. ఆయన వర్ధంతిని, జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక శ్రీనివాస్ గౌడ్, తడక ఈశ్వరయ్య గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, మూల రాజు గౌడ్, తడక శ్రీనివాస్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్, గట్టు దేవేందర్ గౌడ్, బొల్లెపల్లి బుచ్చన్న గౌడ్, కిరణ్ గౌడ్, శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, మార్క శ్రీను, మార్క స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య...

## - అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య అని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత కీర్తించారు గురువారం కలెక్టరేట్ కాంప్లెక్స్ కార్యాలయ సముదాయంలో సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన వీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు టీబీసీ జేఏసి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెట్టిచాకిరి దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన తొలి సాయుధ పోరాట వీరుడు కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు తెలంగాణ సాయుధ పోరాటం మిగితా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనదన్నారు ఈ స్ఫూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించిందని ఆ కోవలోనే దొడ్డి కొమురయ్య అమరుడయ్యాడని కొనియాడారు ప్రభుత్వం కొమురయ్య జయంతి వర్ధంతి లను అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల మల్లారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొంసాగించాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిని సునీత ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్ ఆయా సంఘాల నాయకులు బండ శంకర్ ముఖేష్ ఖన్నా దుమాల రాజ్ కుమార్ సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కలెక్టరేట్ ఏఓ షాదాబ్ హకీమ్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఆటో స్టార్టర్లు తొలగించుకొని నీరు విద్యుత్ వృథా అరికట్టండి...

## - మెట్ పల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్

మెట్ పల్లి ఏప్రిల్ 03 (వుదయం విలేఖరి): వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా భూగర్భ జలమట్టాలు శీఘ్రంగా పడిపోతున్నాయని విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతునందున రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని ఆటో స్టార్టర్లతో వృథా చేయొద్దని మెట్ పల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు గురువారం ఈ మేరకు ఏడీఈ దురిశెట్టి మనోహర్ మాట్లాడుతూ

మరో రెండు వారాల్లో వరి పంట కోత దశకు చేరుకోనుందని ఎవరైనా రైతులు ఆటో స్టార్టర్లను వినియోగించి అవసరానికి మించి నీటిని తోడడం వలన నీరు వృధాగా కాలువల్లో వాగుల్లో పడిపోవడం వల్ల అనవసరంగా నీటితో పాటు విద్యుత్ వృథా అవుతుందని భూగర్భ జలమట్టాలు కూడా అడుగంటి పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు ఈ ప్రక్రియతో అవసరం ఉన్న రైతులకు నీరు అందకుండా పోతుందని వారి పంటల పట్ల కూడా సామాజిక బాధ్యత వహించాలని రైతులకు మనవి చేశారు ఏ ఒక్కరూ ఆటో స్టార్టర్ వినియోగించవద్దని విజ్ఞప్తి చేశారు మెట్టుపల్లి మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో 32 వేల వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు నడుస్తున్నాయని వాటికి నిరంతర ఉచిత విద్యుత్తు ప్రతిరోజు 11.22 లక్షల యూనిట్లు సరఫరా జరుగుతుందని తెలిపారు 28 సబ్స్టేషన్ లు 122 11కెవి ఫీడర్లు 5 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ల ద్వారా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారన్నారు ఏదైనా సరఫరాలో లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు రైతులు పంటలు పూర్తి స్థాయిలో చేతికి అందేంతవరకు అప్రమత్తంగా ఉండాలని నీటిని విద్యుత్ ను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందేలా చూడాలని మెట్ పల్లి ఏడీఈ దురిశెట్టి మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు

# జగిత్యాల నుండి కరీంనగర్ నేషనల్ హైవే 563 4 లైన్ల రహదారులు త్వరగా ప్రారంభించాలి...

## - కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని కోరిన అనుమాండ్ల జయశ్రీ



జగిత్యాల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): జగిత్యాల నుండి కరీంనగర్ నేషనల్ హైవే 563 నాలుగు లైన్ల రహదారి జగిత్యాల పట్టణ కరీంనగర్ పట్టణాన్ని కలుపుతూ ఉన్న మండలాల ప్రజలు గ్రామాల ప్రజలు దశాబ్దాల కళ అని అలాంటి ఈ రోడ్డును 2014లో గుర్తించినప్పటికీ గతంలో ఉన్న ఎంపీ పట్టించుకోకపోవడంతో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా గెలవడంతో ఇక్కడి ప్రజలందరూ కూడా మా కల నెరవేరుతుందని అనుకున్నా ప్రజల కలలు కలలుగానే మిగిలిపోయాయి మొన్నటికి మొన్న ప్రధాన మంత్రిగా మూడవసారి నరేంద్ర మోడీ బాధ్యతలు తీసుకున్న 100 రోజులలో ప్రణాళికల్లో భాగంగా ప్రమాదకరంగా ఉన్న రోడ్లు నిత్యం ప్రమాదాలు జరుగుతున్న రోడ్లను గుర్తించిన రోడ్లలో జగిత్యాల నుండి కరీంనగర్ రోడ్డును గుర్తించి 100 రోజులలోపు పనులు మొదలుపెట్టాలని చెప్పిన ఇప్పటివరకు పనులు మొదలు కాకపోవటం చాలా బాధాకరం జగిత్యాల నుండి కరీంనగర్ రోడ్డుకు ఇప్పటివరకు పూర్తిస్థాయి భూసేకరణ జరగలేదని ఇప్పటి వరకు నాలుగు సార్లు టెండర్లు పిలిచి వాటిని రద్దు పరుస్తూ వస్తున్నారన్నారు ఈ రోడ్డు అయ్యే ఖర్చు మొదటి అంచనా 1503 కోట్ల రూపాయలుగా తిరిగి మళ్లీ టెండర్ అంచనా వేయగా 2151 కోట్లకు అంచనా జూన్ 2024 నాటికి అంచనా విలువ 2,300 కోట్ల రూపాయలకు చేరింది సంవత్సరాలు గడిచిన కొద్ది అంచనాలలో పెరుగుతూ వస్తుంది కానీ ప్రజలకు అవసరమైన రోడ్డు పనులకు టెండర్ కాకపోవడం శోచనీయం వేలాది వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో నిత్యం ఒక రోడ్డు ప్రమాదం జరుగుతూ కొన్ని వందల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి ఇప్పటికైనా పూర్తిస్థాయి బాధ్యత తీసుకొని సమయాన్ని వెచ్చించి భూసేకరణ పూర్తి చేసి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని జగిత్యాల ప్రజల అలాగే జగిత్యాల నుండి కరీంనగర్కు ఉన్న ప్రజలందరి పక్షాన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని కోరుతున్నట్లు జగిత్యాల పట్టణ 35వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ కోరారు

# కేపీఎస్ వార్షిక క్రీడోత్సవం...



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కెపిఎస్) వార్షిక క్రీడోత్సవాన్ని పోతాని భూమయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు విద్యా సంవత్సరం పూర్తి అవుతున్నందున విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి విద్యా సంవత్సరమంతా పాల్గొన్న వివిధ క్రీడలు క్రీడా.పోటీల్లో తమ ప్రతిభను కనబరిచినందుకు గాను మెడల్స్ సర్టిఫికేట్లు బహుమతులు తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు ఈ సందర్భంగా కేపీఎస్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచటమే కాకుండా క్రమశిక్షణ సమూహ భావన పట్టుదల వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తాయని వీటి ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్త్వం అలవరుచుకొని విద్యలో కూడా ముందుంటారని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# శుద్ధ జల ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం..



మెట్ పల్లి ఏప్రిల్ 03 (వుదయం విలేఖరి): జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మెట్పల్లిలో గురువారం శుద్ధ జల ఆరో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు సమాజంలో పలువురికి ఉపయోగపడే అనేక సంక్షేమ స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ (జిఏటిఈఎస్) అట్లంట అమెరికా సౌజన్యంతో మెట్పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు అవసరం గుర్తించి ఆర్వో శుద్ధ జల ప్లాంట్ పాఠశాలలో అమర్చడం జరిగింది 500 లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంక్ గంటకు వంద లీటర్ల మంచినీటిని అందించే ప్లాంట్ సుమారు 50 లక్షల రూపాయల వ్యయం కలిగినది పాఠశాల అందజేయడం జరిగింది గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్ అల్తాటి ప్రెసిడెంట్ నవీన్ బత్తిని చైర్మన్ నవీన్ ఉజ్జని అండ్ జిఏటిఈఎస్ టీమ్స్ ఆకారంతో స్థానిక వెల్లుల్ల గ్రామానికి చెందిన బత్తిని శంకర్ గౌడ్ సారథ్యంలో రాచకొండ యాదగిరి మిట్టపల్లి సాయికుమార్ సమక్షంలో మెట్పల్లి మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్ చేతుల మీదుగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నారాయణ మాట్లాడుతూ 300కు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తమ పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ అందించడం చాలా సంతోషంగా ఉందని గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ అండ్ టీంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే నారాయణ మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్ బత్తిని శంకర్ గౌడ్ రాచకొండ యాదగిరి గుంతక సదాశివ్ మిట్టపల్లి సాయికుమార్ ఉపాధ్యాయులు మద్దిరాల గణేష్ భక్తుల శివప్రసాద్ నారంభట్ల హరిప్రసాద్ భూక్య భూమా బెజ్జారపు దామోదర్ పెరంబదూర్ లింబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి దొడ్డి కొమరయ్య త్యాగం వెలకట్టలేనిది

## - బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్



యాదాద్రి భువనగిరి/ రాజపేట, ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘ అధ్యక్షుడు వస్పరి సుధాకర్, మండల కురుమ సంఘం నేతలు రేగు సిద్ధులు, గవ్వల సిద్ధేశ్వర్, ఎమ్మ శ్రీను, రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్ధులు, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేష్, సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): సన్న బియ్యం పంపిణీ చారిత్రక నిర్ణయమని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగానూ చరిత్రలో నిలిచిపోయే విధంగా పథకం ఉందని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మలోతు చౌహాన్ నాయక్ లు అన్నారు. గురువారం పుట్టగూడెం తండాలో రేషన్ షాప్ లో ఉచిత సన్న బియ్యం షాప్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు హర్షించదగ్గ విషయమని ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. రాష్ట్రంలో బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఇలా తొండి వైఖరి చేసి ప్రజలను అయోమయం చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ కి దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేసేలా కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విటల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, చందు నాయక్, సీతారాం నాయక్, భంగి నాయక్,జిలేందర్ నాయక్, హరి నాయక్,నాగేష్, వెంకటి సంతోష్,తిత్రి,హట్టి, డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

## - కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ..



వెల్దండ ఏప్రిల్ 3 (వు దయం ప్రతినిధి): మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణి కార్యక్రమన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల్ల కృష్ణ ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆహార భద్రతకు పెద్ద పీట వేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం అందించాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదమ్మ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుద్దటి లక్ష్మారెడ్డి, కాటిక రామస్వామి, నెంట శ్రీను, కేశమళ్ళ చెన్నమ్మ, వరికుప్పల తిర్పతమ్మ, ఆంజనేయులు, రాఘవులు, జంగయ్య, లక్ష్మినారి, వెంకటయ్య, రాములు, కృష్ణయ్య, బాలయ్య,సుధాకర్ శ్రీశైలం,మహేష్, ప్రవీణ్,కిరణ్, అరుణ్ కుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది, డీలర్స్ కేశమళ్ళ బిక్షపతి, గజ్జె రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు పచ్చిమడ్ల మనోజ్ గౌడ్ జన్మదిన వేడుకలు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): యాదగిరిగుట్టలో కాంగ్రెస్ నాయకుడు పచ్చిమట్ల మనోజ్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్, కౌకుంట్ల బాల్రెడ్డి, కూరగాయల కృష్ణ, పసుల శీను, సైదాపురం పాండు,గుండు నరసింహ, గుండు జ్యోతి, గంధ మల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ ను పూలమాలలు శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కేక్ కట్ చేసిన మనోజ్ మిఠాయి పంపిణీ చేశారు.

# ఆస్తి పన్ను వసూలులో కోరుట్ల రాష్ట్రంలో ఆరవ స్థానం...




కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): ఆస్తిపన్ను వసూలులో కోరుట్ల పట్ల రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచిందని కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూలులో టాప్ 6వ స్థానంలో కోరుట్ల మున్సిపాలిటీ నిలిచినందుకు సిడిఎంఏ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు కోరుట్ల ఆస్తిపండు వసూలులో 89.82 శాతం ఆస్తి పన్ను వసూలు చేసే రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచిందన్నారు

# పాపకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను సన్మానించిన అధికారులు



మధిర,ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): మధిర మండలం దెందుకూరు ఎస్సీ కాలనీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాప పుట్టడం వలన వాళ్ళ తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ కృష్ణ శ్రీ, మధిర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్ పృధ్వి, పంచాయతీ సెక్రెటరీ బండి నాగేంద్రబాబు, సి హెచ్ ఓ వెంకటేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్యామలరావు, లంకా కొండయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు టి సుజాత కుమారి ,సత్యవతి, అన్నపూర్ణ, జ్యోతి కుమారి, అంగన్వాడి టీచర్లు పగిడిపల్లి సావిత్రి, పగిడిపల్లి కృపమ్మ, ఎన్ విజయలక్ష్మి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడానికే సన్నం బియ్యం పంపిణి



జన్నారం, ఏప్రిల్ 3(వుదయం విలేకరి): పేద ప్రజలు తృప్తిగా భోజనం చేయడానికి సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్ ఆదేశానుసారం గురువారం రోజున రేండ్లగూడ గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నం బియ్యం పథకం ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో, పాక్స్ చైర్మన్ అల్లం రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, తాజా మాజీ ఎంపిటిసి దాముక మమత కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.సుభాష్ రెడ్డి,అల్లం వెంకటరాజం, చెట్పల్లి గంగయ్య, బెంబడిశేఖర్, డీలర్ కే. శ్రీనివాస్ ,కొత్తపల్లి అశోక్,ఎండీ.కుద్భోధిన్,రాజన్న,దాముక కరుణాకర్, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంటిస్సోరి స్కూల్లో ఆంగ్ల భాష పై వర్క్ షాప్.



యాదాద్రి భువనగిరి/రాజపేట ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): రాజాపేట లోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ఆంగ్ల భాష అభివృద్ధికి సహాయపడే ఒక ఆంగ్లభాషకు సంబంధించిన వర్క్ షాపు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా భాషా నైపుణ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. ఉన్నత తరగతి విద్యార్థులు విద్య యొక్క ప్రాముఖ్యతపై సమూహ చర్చ హెూంవర్క్ ఆవశ్యకతపై చర్చ నిర్వహించారు. ప్రాథమిక విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. డిఫెన్స్ అకాడమీ నుండి ఇంగ్లీష్ ప్రొఫెసర్ అయిన మిస్ గుండ్ల శారద నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు మంచి ఇంగ్లీష్ మాట్లాడటం ఎలాగో ప్రేరేపించారు. ఇంగ్లీష్ వర్క్షాప్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా పంపిణీ చేశారు. గ్రామ స్థాయిలో మంచి ఇంగ్లీష్ విద్యను అందించేందుకు మా పాఠశాల మాంటిస్సోరి ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటుంది, అని కరస్పాండెంట్ ఇ ధశరత్ గౌడ్ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయిన విజయ లక్ష్మి , బాలసిద్దులు, బిబిన్ , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు...

## - ట్రాఫిక్ నియంత్రణ భద్రత సామాగ్రి బ్రీత్ అనలైజర్ పరికరాలు

## - జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీ గా అమలు పరుచటకు రాష్ట్ర డిజిపి కార్యాలయం నుంచి వచ్చిన అధునాతన పరికరాలు ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్ ట్రాఫిక్ కోన్స్ రిఫ్లెక్ట్ జాకెట్స్ బ్రీత్ అనలైసర్స్ ఎల్ఈడి బటన్స్ బొల్లార్డ్స్ రేడియం టేప్ రోలర్స్ డిజిటల్ వీడియో కెమెరాస్ ఫోల్డెడ్ బారికెట్స్ పరికరాలను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో వివిద పోలీస్ స్టేషన్ ల అదికారులకు అందజేశారు ఈనందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చునన్నారు అదే విదంగా బందోబస్తు సమయంలో ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్ ఎంత ఉపయోగపడుతాయన్నార ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు డిఎస్పి లు రఘు చంధర్ రాములు రంగా రెడ్డి డి సి ఆర్ బి ఎస్బి సిసిఎస్ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ సిఐ లు ఎస్ఐ లు పాల్గొన్నారు

# త్వరలోనే హనుమాన్ చౌరస్తా నామకరణం...

## - విగ్రహ దాతగా పాంపట్టి అరుణ్ కుమార్

## - త్వరలోనే ప్రారంభించనున్నట్టు వెల్లడించిన స్థానిక మాజీ తాజా కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ



కోరుట్ల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ 32వ వార్డు వేములవాడ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో హనుమాన్ చౌరస్తా గా పిలవడానికి హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు ఇట్టి విగ్రహ ఏర్పాటు ఈనెల 11వ తేదీన ప్రారంభించనున్నట్లు స్థానిక మాజీ తాజా కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిందం లక్ష్మీనారాయణ తో పాటు హనుమాన్ దేవాలయ అధ్యక్షులు నీలి ఆంజనేయులు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ జాప లచ్చన్న కోశాధికారి పుప్పాల శేఖర్ పుప్పాల భాస్కర్ బండారి శంకర్ ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ జాప భూమయ్య దుంపెట్ట నర్సయ్య హనుమాన్ గురు స్వాములు చింతకింది రాంప్రసాద్ ప్రసాద్ సత్యం మచ్చ సాగర్ శ్రీరాముల రాజు భీమనాతి రాము రాజు సేనాపతి రాజు శేఖర్ టేకులపల్లి నారాయణ నీలి గంగాధర్ హనుమాన్ విగ్రహ దాత పాంపట్టి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం...

## - అదనపు కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి) దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు గురువారం అదనపు కలెక్టర్ బిఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈసందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు మహనీయులను ఒక కులానికో ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి సునీత బిసి ఎస్సీ సంఘ అధ్యక్షులు జిల్లా అధికారులు కలెక్టరెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# బిజినెస్



## రూ.61 వేలకే దిగిరానున్న బంగారం ధర!



ప్రస్తుతం బంగారం ధరలు అధికంగా ఉన్నాయి. నిపుణులు మాత్రం 2029 నాటికి 36% వరకు ధరలు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ తగ్గుదలకు ప్రధాన కారణాలు బంగారం సరఫరా పెరుగుదల, డిమాండ్ తగ్గుదల, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లలో తగ్గుదల. ఈ అంచనాల ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధరలు తగ్గి, సాధారణ ప్రజలకు మరింత సరసమైనదిగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. ఈ ధరలు చూసి.. బంగారం కొనాలంటేనే జనాలు భయపడే పరిస్థితి ఉంది. ఈ ధరల పెరుగుల బంగారంపై పెట్టుబడి పెట్టేవారికి ప్రయోజనకరంగా ఉన్నా.. సాధారణ కొనుగోలుదారులకు కష్టంగా మారింది. అయితే, ఈ బూమ్ ఎక్కువ కాలం ఉండదని, రాబోయే సంవత్సరాల్లో బంగారం ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొంతమంది విశ్లేషకులు బంగారం ధరలు 36 శాతం వరకు తగ్గవచ్చని, అంటే ఔన్సుకు 2 వేల డాలర్లు వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే పెట్టుబడిదారులకు పెద్ద దెబ్బ అవుతుంది, కానీ సాధారణ కొనుగోలుదారులకు ఉపశమనం లభించవచ్చు. నిపుణుల అంచనా ప్రకారం రాబోయే కాలంలో బంగారం ధర తగ్గితే భారత మార్కెట్లో 10 గ్రాములకు రూ.61,000 చొప్పున బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. 2029 నాటికి బంగారం ధర ఔన్సుకు 1,820 డాలర్లకు తగ్గుతుందని మార్నింగ్‌స్టార్ విశ్లేషకుడు జాన్ మిల్స్ గతంలో అంచనా వేశారు. కానీ ఇప్పుడు దానిని ఔన్సుకు 2,000 డాలర్లకు సవరించారు. అదే సమయంలో, 2025, 2027 మధ్య బంగారం సగటు ధర ఔన్సుకు 3,170 డాలర్లుగా అంచనా వేశారు. మిల్స్ అంచనా నిజమైతే, బంగారం ధరలు ప్రస్తుత రికార్డు స్థాయి నుంచి 36 శాతం తగ్గవచ్చు. బంగారం ధరలు తగ్గడానికి మూడు ప్రధాన కారణాలు ఉంటాయని మిల్స్ అంటున్నారు. అందులో మొదటిది బంగారం సరఫరాలో పెరుగుదల. బంగారం ధరలు పెరగడం వల్ల మైనింగ్ కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. మార్కెట్లో బంగారం సరఫరా పెరిగినప్పుడు, దాని ధరలపై ఒత్తిడి పెరుగుతుంది. దీనితో పాటు, రీసైకిల్ చేయబడిన బంగారం పరిమాణం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు, ఇది మార్కెట్లో అదనపు సరఫరాను పెంచుతుంది. ఇవి ధరలు తగ్గడానికి కారణం కావచ్చు. అలాగే డిమాండ్ తగ్గవచ్చు. ఈ సంవత్సరం, పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా భావించి భారీగా కొనుగోలు చేశాయి, అయితే ఈ ధోరణి ఎక్కువ కాలం కొనసాగదని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, బంగారం కోసం ఈ విపరీతమైన డిమాండ్ తగ్గే అవకాశం ఉందని కొన్ని సూచనలు ఉన్నాయి.




## వాహనదారులకు షాక్..

### ఈ కారు ధర రూ.62 వేలు పెంపు..

మారుతి సుజుకి 3 నెలల్లో మూడోసారి ధరలను పెంచింది. మార్చి 17న, కంపెనీ ఏప్రిల్ 2025 నుండి 4% వరకు పెరుగుదలను ప్రకటించింది. అంతకుముందు జనవరిలో 4% పెరుగుదల ఉంది. దీనిని డిసెంబర్‌లో ప్రకటించారు. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, నిర్వహణ ఖర్చులు, నియంత్రణ మార్పులు, ఫీచర్ చేర్పుల కారణంగా భారతదేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బుధవారం ఏప్రిల్ 8 నుండి అన్ని మోడళ్లలో ధరల పెంపును ప్రకటించింది. ధరలను సమతుల్యంగా ఉంచడానికి, వినియోగదారులపై భారాన్ని పరిమితం చేయడానికి కంపెనీ కృషి చేస్తున్నప్పటికీ, పెరిగిన ఖర్చులో కొంత భారం ఖచ్చితంగా వినియోగదారులపై పడుతుందని కూడా పేర్కొంది. మారుతి సుజుకి 3 నెలల్లో మూడోసారి ధరలను పెంచింది. మార్చి 17న, కంపెనీ ఏప్రిల్ 2025 నుండి 4% వరకు పెరుగుదలను ప్రకటించింది.

అంతకుముందు జనవరిలో 4% పెరుగుదల ఉంది. దీనిని డిసెంబర్‌లో ప్రకటించారు. ఇది కాకుండా ఫిబ్రవరిలో కంపెనీ మళ్లీ ధరలను పెంచింది. దీనిలో ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ.1,500 నుండి రూ.32,500కి పెంచారు. ఏప్రిల్‌లో ధరల పెరుగుదల మారుతి సుజుకి గ్రాండ్ విటారాపై అతిపెద్ద ప్రభావాన్ని చూపుతుంది. దీని ధర రూ. 62,000 వరకు పెరుగుతుంది. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1,98,451 యూనిట్ల కారు అమ్ముడైంది. ఇది మాత్రమే కాదు, మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ వరుసగా 4 సంవత్సరాలు భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా తన ప్రస్థానం కొనసాగిస్తూ, వ్యాగన్‌ఆర్ నమ్మకమైన, విశాలమైన, ఫీచర్లతో నిండిన, ఇంధన-సమర్థవంతమైన హ్యాచ్‌బ్యాక్‌గా ప్రసిద్ధి చెందింది. అందుకే దేశంలోని లక్షలాది మంది ప్రజల మొదటి ఎంపిక ఇది. ఈ విజయంపై మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ.. వ్యాగన్‌ఆర్ సాధించిన ఈ విజయం కస్టమర్లు దీనిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని, 25 సంవత్సరాలుగా ఈ ధర వద్ద ఇది అద్భుతమైన కారుగా ఉందని అన్నారు.

## ఆ నైపుణ్యాలు ఉంటే కోరినంత జీతం..

### క్యూ కడుతున్న టాప్ కంపెనీలు

సాధారణంగా కొన్ని ఉద్యోగాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. వాటిలో ఉన్నతంగా ఎదగటానికి అవకాశం కలుగుతుంది. అలాంటి వారిలో 2025లో ఏఐ నిపుణులు, రిస్క్ విశ్లేషకులు, అభివృద్ధి వ్యూహకర్తలు, నియంత్రణ సమ్మతి నిపుణులు, పబ్లిక్ స్పీకర్లు ఉన్నారు. వీరందరూ మిగిలిన వారితో పోల్చితే అత్యధిక వేతనాలు పొందుతున్నారు. అయితే వీరి విధి నిర్వహణలో పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. ఏఐ అక్షరాస్యత, వాటాదారుల నిర్వహణ, ప్రాసెస్ అప్లికేషన్, గో టు మార్కెట్ తదితర వాటిని సమర్థంగా నిర్వమించాలి. ఈ నైపుణ్యాలను పెంచుకుంటే ఉద్యోగంలో ఉన్నత స్థాయిలో ఉండడంతో పాటు అత్యధిక వేతనం పొందవచ్చు. సాధారణంగా కంపెనీల యజమానులు తమ ఉద్యోగుల నుంచి కొన్ని నైపుణ్యాలను కోరుకుంటారని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. అవి ఉంటే అత్యధిక వేతనం ఇవ్వడానికి సిద్ధపడతారు.



వాటిలో ఏఐ నైపుణ్యాలు, సంఘర్షణ పరిష్కారం, అనుకూలత, వర్క్ ఫ్లో ఆప్టిమైజేషన్, వినూత్న ఆలోచన, పబ్లిక్ స్పీకింగ్ ఉంటాయి. వీటితో పాటు కస్టమర్ ఎంగేజ్ మెంట్, స్టాక్ హెూల్డర్ నిర్వహణ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎంలు), వనరుల నిర్వహణ, జీటీఎం స్ట్రాటజీ తదితర వాటిని కోరుకుంటున్నారు. ప్రపంచంలో ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. అన్ని రకాల సమస్యలకు చిటికెలో పరిష్కారం చూపుతోంది. ఈ నేపథ్యంలో ఈ టెక్నాలజీని తమ పనికి అనుసంధానించగల నిపుణులకు డిమాండ్ ఎక్కువవుతోంది. సాధారణ అర్హతలతో పాటు ఏఐ నైపుణ్యం ఉన్న వారికి కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇలాంటి వారికి పనిలో తక్కువ అనుభవం ఉన్నప్పటికీ 47 శాతం అధిక జీతాలు ఇస్తున్నారని ఇటీవల ఒక నివేదిక వెల్లడించింది. వ్యాపారాలు కొత్త ఉత్పత్తులతో వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ సమయంలో వలు రకాల ఆవిష్కరణలు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యతాయుతంగా ఆవిష్కరణలు చేయగల, దీర్ఘకాలిక విజయాన్ని అందించగల నిపుణుల కోసం కంపెనీలు ఎదురు చూస్తున్నాయి. కేవలం సాంకేతిక సామర్థ్యమే కాకుండా సాఫ్ట్ స్కిల్స్ కలిగిన ఉద్యోగులకు ఎంతో డిమాండ్ ఉంది. సమర్థంగా చర్చలు జరపడం, విభేదాలను పరిష్కరించడం, వాటాదారులను నిర్వహించడం, ఆలోచనలను స్పష్టంగా కమ్యూనికేట్ చేయడం తదితర నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులకు కంపెనీలు కోరుకుంటున్నాయి.

## ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా పూనమ్ గుప్తా..



ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ పూనమ్ గుప్తాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్‌గా మూడేళ్ల పాటు నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జనవరిలో మైఖేల్ దేబబ్రత పాత్ర రాజీనామా చేసిన తర్వాత ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ పదవి ఖాళీగా ఉంది. ఆర్‌బిఐలో డిప్యూటీ గవర్నర్‌గా గుప్తా నియామకాన్ని ఆయన బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు కేబినెట్ నియామకాల కమిటీ (ఎసిసి) ఆమోదించిందని వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం, గుప్తా NCAER డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆమె ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు మరియు 16వ ఆర్థిక సంఘం సలహా మండలి కన్వీనర్ కూడా. దాదాపు రెండు దశాబ్దాల పాటు వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకులో సీనియర్ పదవులలో పనిచేసిన తర్వాత ఆమె 2021లో NCAERలో చేరారు. గుప్తా ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్‌లో బోధించారు. ఢిల్లీలోని ISI (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్)లో విజిటింగ్ ఫ్యాకల్టీగా కూడా పనిచేశారు. ఆమె నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీలో RBI చైర్ ప్రొఫెసర్‌గా, ICRIER లో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. గుప్తా అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ, పిహెచ్‌డీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. 1998లో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంపై పిహెచ్‌డి చేసినందుకు ఆమె ఎగ్జిమ్ బ్యాంక్ బహుమతిని పొందారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) షెడ్యూల్ ప్రకారం.. ఆర్‌బిఐ మొదటి ఎంపిసి సమావేశం ఏప్రిల్ 7- 9 మధ్య జరగనుంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ద్రవ్య విధాన సమావేశం పూర్తి షెడ్యూల్‌ను ఏర్పాటు చేసింది. ఆర్‌బిఐ షెడ్యూల్ ప్రకారం.. ఆర్‌బిఐ మొదటి ఎంపిసి సమావేశం ఏప్రిల్ 7-9 మధ్య జరిగే అవకాశం ఉంది.

## విదేశాల్లో లిథియం బ్లాక్‌లపై కోల్ ఇండియా దృష్టి

దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) విదేశాల్లోని లిథియం గనులపై దృష్టి పెట్టింది. విద్యుత్ రంగ వాహనాలు, సోలార్, విండ్ పవర్‌లో లిథియం బ్యాటరీలకు డిమాండ్ పెరుగుతోన్న నేపథ్యంలో ఈ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థ భావిస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అర్జెంటీనా, ఆస్ట్రేలియాలో లిథియం బ్లాక్‌లను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతోన్నామని కోల్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) పిఎం ప్రసాద్ తెలిపారు. దీంతో క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు మద్దతివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఏడాది బొగ్గు కొరత ఉండదన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 875 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 11వ ఆసియన్ మైనింగ్ కాంగ్రెస్, ఇంటర్నేషనల్ మైనింగ్ ఎగ్జిబిషన్ కర్టెన్‌రైజర్ సందర్భంగా ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కోల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌కు సహాయంగా టన్ను బొగ్గు ధరను రూ.10 పెంచడానికి ఆమోదించామన్నారు. పెంచిన ధరలు ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఆస్ట్రేలియాలో లిథియం బ్లాక్‌ను కొనుగోలు చేసేందుకు చురుగ్గా చర్చలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా



అర్జెంటినాలోని లిథియం బ్లాక్‌ల స్వాధీనానికి తమ బృందాలు అనేకసార్లు సందర్శించాయన్నారు. ఇరు దేశాల ప్రభుత్వం మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, విండ్ టర్బైన్‌ల కోసం బ్యాటరీల ఉత్పత్తిలో లిథియంను కీలక ఖనిజంగా వాడుతోన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బొగ్గు సరఫరాపై ఆందోళనలపై ప్రసాద్ స్పందిస్తూ.. ఈ ఏడాది విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు బొగ్గు కొరత ఉండదని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పిట్‌హెడ్‌ల వద్ద భారత బొగ్గు నిల్వలు 106 మిలియన్ టన్నులుగా ఉన్నాయన్నారు. గతేడాది లాగా కొరత ఉండదని స్పష్టం చేశారు. మొత్తం భారత బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా 80 శాతం వాటాను కలిగి ఉంది.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో కొనసాగుతున్నాయి. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై ట్రంప్ సుంకాలు ప్రకటించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి.

మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లు నష్టంతో.. నిఫ్టీ 23,200 కింద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ప్రస్తుతం ఆ నష్టాల నుంచి కొంత బయటపడినా.. ఇంకా ఒత్తిడిని ఎదుర్కొంటూనే ఉన్నాయి. సెన్సెక్స్ 204 పాయింట్లు నష్టంతో 76,412.87 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 852.85 పాయింట్ల నష్టంతో 23,280.85 వద్ద కొనసాగుతున్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎంఅండ్ఎం, జొమాటో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి.



# జాతీయం – అంతర్జాతీయం

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ..

## మూజువాణి ఓటుతో ఆమోదం



న్యూఢిల్లీ : మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించడాన్ని ధృవీకరిస్తూ.. గురువారం లోక్‌సభ ఒక చట్టబద్ధమైన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానానికి ప్రతిపక్షాలు మద్దతు ప్రకటించాయి. అయితే మణిపూర్‌లో పరిస్థితిపై కేంద్రంపై విరుచుకుపడ్డాయి. ''మణిపూర్ రాష్ట్రానికి సంబంధించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356(1)కింద రాష్ట్రపతి ఫిబ్రవరి 13,2025న జారీ చేసిన ప్రకటనపై పరిశీలన" తీర్మానాన్ని లోక్‌సభ మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది. ఈ అంశంపై లోక్‌సభలో కొద్దిసేపు చర్చ జరిగింది. ఈ సందర్భంగా మణిపూర్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుందని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా మణిపూర్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోలేదని, శాంతియుత పరిష్కారం కోసం మైతీ, కుకీ కమ్యూనిటీలతో చర్చలు జరుపుతున్నామని చెప్పుకొచ్చారు. 2023 మేలో హింసాత్మక ఘటనలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు 260 మంది మరణించారని, మొదటి నెలలోనే 80 శాతం మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దశాబ్దకాలం పాటు మణిపూర్‌లో హింస కొనసాగిందని, 750 మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. 1997–98లో కుకీ –పెయిటే ఘర్షణల్లో 352 మంది మరణించారని, 1990లో మైతీ –పంగల్ ఘర్షణల్లో 100మందికి పైగా మరణించారని అన్నారు. అప్పటి ప్రధాని గాని, హోం మంత్రి గాని మణిపూర్‌ను సందర్శించలేదని అన్నారు. చర్చలో పాల్గన్న కాంగ్రెస్ నేత శశిథరూర్ మాట్లాడుతూ.. తమ పార్టీ తీర్మానానికి మద్దతు ఇస్తుందని అన్నారు. అయితే రాష్ట్రంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని కోరుకుంటున్నామని అన్నారు. తమ పార్టీ కూడా తీర్మానానికి మద్దతు ఇస్తుందని టిఎంసి సభ్యులు సయానిఘోష్ పేర్కొన్నారు. అయితే శాంతిని పునరుద్ధరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మణిపూర్‌లో 'విభజన' రాజకీయాలు ముగియాలని డిఎంకె సభ్యురాలు కె. కనిమొళి అన్నారు. మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితిపై శివసేన (ఠాక్రే) ఎంపి అరవింద్ సావంత్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి పాలన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంచిదికాదనిఎన్‌సిపి (శరద్‌పవార్) నేత సుప్రియా సూలే పేర్కొన్నారు. సాధారణ స్థితిని తీసుకురావడంలో హోంమంత్రి జోక్యం చేసుకోవాలని అన్నారు.



# భూకంప శిధిలాల నుంచి ఐదు రోజుల తర్వాత సజీవంగా

మయన్మార్, టర్కిష్‌కు చెందిన సహాయ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తుండగా, నేపిడా లోని ఓ భవనం శిథిలాల కింద 26 ఏళ్ల వ్యక్తిని గుర్తించారు. వెంటనే అతడిని రక్షించి ఆస్పత్రికి తరలించారు. రెస్క్యూ సిబ్బంది ఇటీవల మాండలే లోని గ్రేట్‌వాల్ హోటల్ శిథిలాల నుంచి ఒక గర్భిణీని సజీవంగా బయటకు తీసిన సంగతి తెలిసిందే. ఇక ఈ భూకంపం కారణంగా మధ్య , వాయువ్య మయన్మార్‌లో మొత్తం 10 వేల భవనాలు కూలిపోవడం లేదా పనూర్తిగా దెబ్బతిన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేసింది. మయన్మార్‌లో ఇప్పటివరకు 2719 మంది మృతి చెందగా, 4521 మంది గాయపడ్డారు. ఇంకా 441 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో భూకంపం కారణంగా నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల భవనం కూలిపోగా, ఇప్పటివరకు13 మృతదేహాలు బయటపడ్డాయి. ఈ శిథిలాల కింద 300 మంది కార్మికులు చిక్కుకుని ఉంటారని , వారిలో ఎక్కువ మంది విదేశాల నుంచి వచ్చిన వారేనని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# రష్యాలో కొవిడ్ తరహా మిస్టరీ వైరస్?

రష్యాలో అంతుచిక్కని వైరస్ విజృంభిస్తున్నట్టు పలు వార్తాసంస్థలు పేర్కొంటున్నాయి. అక్కడి ప్రజలు తీవ్రమైన శ్వాసకోస సంబంధిత వ్యాధులతో దీర్ఘకాలిక జ్వరంతో బాధపడుతున్నారని తెలిపారు. వైరస్ కారణంగా వారు దగ్గుతున్నప్పుడు రక్తం పడుతోందనే నివేదికలు ప్రపంచ దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రష్యాలో మిస్టరీ వైరస్ విజృంభిస్తోందని మార్చి 29న పలు నివేదికలు వెలువడ్డాయి. పలు నగరాల్లో ప్రజలు వారాల తరబడి జ్వరం, ఒళ్లు నొప్పులు తీవ్ర దగ్గుతో బాధపడుతున్నారని , ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని అవి పేర్కొన్నాయి. అయితే కొవిడ్ టెస్టులు చేసినప్పుడు నెగిటివ్ వచ్చిందని ఇది మరో కొత్త వైరస్ అయి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశాయి. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా అనే మహిళ ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతుందని, కొన్ని రోజులకు దగ్గుతున్న సమయంలో రక్తం పడుతున్నట్టు తెలియజేసిందని నివేదికలు వెల్లడించాయి. ఎన్ని మందులు వాడినప్పటికీ, తగ్గడం లేదని, ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటువంటి అనేక ఇతర కేసుల గురించి వివరించాయి. మరికొందరు నెటిజన్లు తాము తీవ్రమైన రక్తంతో కూడిన దగ్గుతో బాధపడుతున్నట్టు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. అయితే ఈ నివేదికలను రష్యన్ అధికారులు ఖండించారు. తాము జరుపుతున్న పరీక్షల్లో దేశంలో ఎలాంటి నూతన వ్యాధి కారకాలు బయటపడలేదని, కొత్త వైరస్ వ్యాపించినట్టు ఎటువంటి ఆధారాలు లేవని వెల్లడించారు. రకరకాల వదంతులు, తప్పుడు ప్రచారాలతోప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ, అందులో నిజం లేదన్నారు. నివేదికల్లో పేర్కొన్న మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు మైకోప్లాస్మా న్యూమోనియా ఉన్నట్టు నిర్ధారించారని తెలిపారు. ఒకవేళ కొవిడ్ తరహా వైరస్ వస్తే దానిని ఎదుర్కోవడానికి తగిన సదుపాయాలు ఉన్నాయన్నారు.

# థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు బయలుదేరిన ప్రధాని మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఆరవ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి థాయిలాండ్‌కు బయలుదేరి వెళ్లారు. ఆ తర్వాత ఆయన శ్రీలంకకు కొత్త అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేను కలవనున్నారు. దిసానాయకే అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆ దేశాన్ని మోడీ సందర్శించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి పేటోంగ్‌టార్న్ షినవత్రా, థాయ్ నాయకత్వంతో మోడీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి సంస్కృతి, తత్వశాస్త్రం, ఆధ్యాత్మిక ఆలోచనలు వంటి బలమైన పునాదులపై ఆధారపడిన వారి దీర్ఘకాల చారిత్రక సంబంధాలను మెరుగుపరుచుకోవాలని లక్ష్యంతో మోడీ ఈ పర్యటన చేయనున్నట్లు పేర్కొన్నారు. గత దశాబ్దంలో బంగాళాఖాతం ప్రాంతంలో ప్రాంతీయ అభివృద్ధి, కనెక్టివిటీ మరియు ఆర్థిక పురోగతిని ప్రోత్సహించడానికి బిమ్‌స్టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ–సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్) ఒక ముఖ్యమైన వేదికగా మోడీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా భారతదేశం యొక్క ఈశాన్య ప్రాంతం బిమ్‌స్టెక్‌కు గుండెకాయగా ఉందని ప్రధానమంత్రి మోడీ పేర్కొన్నారు. ”రాబోయే మూడు రోజుల్లో నేను థాయిలాండ్, శ్రీలంక దేశాలను సందర్శించి, ఆ దేశాలు, బిమ్‌స్టెక్ దేశాలతో భారతదేశ సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటాను. ఈరోజు సాయంత్రం బ్యాంకాక్‌లో నేను ప్రధాన మంత్రి పేటోంగ్‌టార్న్ షినవత్రాను




కలుస్తాను. భారతదేశం–థాయిలాండ్ స్నేహం గురించి పూర్తి స్థాయిలో చర్చిస్తాను. రేపు నేను బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటాను. థాయిలాండ్ రాజు మహా వజిరాలాంగ్‌కార్న్‌ను కూడా కలుస్తాను.” అని ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్టు చేశారు.

# పేద ముస్లింల కోసమే వక్ఫ్ బిల్లు

న్యూఢిల్లీ : వక్ఫ సవరణ బిల్లు బోర్డ్ లలో అవినీతిని నిర్మూలించేందుకు ఉద్దేశించినదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బిల్లుపై చర్చలో పాల్గొ న్న హోం మంత్రి ఎన్డీయే పార్టీ లు వోట్ బ్యాంక్ కోసం ఏ ఒక్క చట్టాన్ని చేయబోవని ఉద్ఘాటించారు. వోట్ బ్యాంక్ రాజకీయా ల్లో భాగంగానే ముఖ్యంగా ము స్లిం కమ్యునిటీలో భయాందోళనలకు కల్గించేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, వక్ఫ బిల్లు ముస్లీంలకు వ్యతిరేకం కాదని, బిల్లు అమలు వల్ల ఏ ముస్లిం ఆస్తికి కానీ, హ క్కులకు కానీ భంగం వాటిల్లబోదని హోం మంత్రి హామీ ఇచ్చారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీ విస్తృతంగా చర్చించి బిల్లులో పలు సిఫార్సులు చేసిందని, బిల్లు వక్ఫ ఆస్తులను సాంకేతికత ఆధారంగా సమర్థంగా నిర్వహిస్తుందని, చట్టపరమైన అడ్డంకులను తొలగించి, పారదర్శికత పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హోంమంత్రి స్పష్టం చేశారు. 1913–2013 మధ్య వక్ఫ బోర్డ్ కింద కేవలం 18 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందని, 2013–2025 మధ్య అదనంగా మరో 21 లక్షల ఎకరాల భూమిని చేర్చారని, ఆది దుర్వినియోగం అవుతోందని ప్రతిపక్షాలే చెబుతున్నాయని ఆయన అన్నారు. వక్ఫ బోర్డ్ లో ముస్లీమేతరులన్న ప్రశ్నకు చట్టప్రకారం ఎవరైనా విరాళంగా ఇచ్చిన ఆస్తి నిర్వహణను మాత్రమే ముస్లీమేతర సభ్యులు చూసుకుంటారని మంత్రి స్పష్టం చేశారు. వక్ఫ మతపరమైన వ్యవహారాల నిర్వహణలో ముస్లిమేతరులు జోక్యం చేసుకోబోహని ఆయన స్పష్టం చేశారు. అలాగే బిల్లువల్ల ముస్లీంల మతపరమైన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలుగబోదని హోం మంత్రి భరోసా ఇచ్చారు. బిల్లుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ, తప్పుడు ఊహాగానాలను వ్యాప్తి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముస్లిమేతరులను బోర్డ్ లు చేర్చడం ద్వారా వక్ఫ విషయాలలో జోక్యం చేసుకుంటున్నారన్న వాదనను అమిత్ షా తిప్పికొట్టారు. ఇవి నిరాధారమైన ఆరోపణలన్నారు. బిల్లు వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా తీసుకువచ్చినట్లు పునరుద్ఘాటించారు. ముస్లీమేతర సభ్యులు వక్ఫ బోర్డ్ నిర్వహణ చట్టపరంగా సాగుతోందా లేదా, విరాళాలు ఇస్లాం మతంకోసం, పేదల అభివృద్ధికోసం వినియోగిస్తున్నారా లేదా అన్న విషయాలనే పర్యవేక్షిస్తారని అమిత్ షా వివరించారు.



# ఆ బిల్లు ఆమోదం..

## ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ:

వక్ఫ బిల్లు సవరణ దేశ ప్రయోజనాలకు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఈ బిల్లు ఎగువ సభ ముందుకు రాబోతోందని.. ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని సోనియాగాంధీ ఆరోపించారు. భారత దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోదీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు.

దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. నేడు ఈ బిల్లు రాజ్యసభ ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఎగువ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. లోక్‌సభ ప్రొసీడింగ్స్‌ను బుల్‌డోజ్ చేశారని ఆరోపించారు.

12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు.

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్న డిఎంకె



చెన్నై : లోక్‌సభలో వక్ఫ్‌బిల్లు ఆమోదంపై డిఎంకె సుప్రీంకోర్టులో సవాల్ చేయనుందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం తెలిపారు. ఈ బిల్లును మిత్రపక్ష పార్టీల మద్దతుతో కేంద్రం ఈ బిల్లును ఆవెూదించింది. కేంద్రం హడావిడిగా ఈ బిల్లును ఆమోదించడానికి వ్యతిరేకంగా డిఎంకె సుప్రీంకోర్టులో కేసు నవెూదు చేయనున్నట్లు స్టాలిన్ తెలిపారు. వక్ఫ బిల్లుకి వ్యతిరేకంగా ఆయన నేడు అసెంబ్లీకి నల్ల బ్యాడ్జీ ధరించి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నిర్మాణంపై దాడి చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాగా, ఈ బిల్లుపై ఆయన మాట్లాడుతూ.. 'మెజార్టీ పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ మిత్రపక్షపార్టీల మద్దతుతో గురువారం తెల్లవారుజామున 2 గంటలకు కేంద్రం ఆమోదింపజేసుకుంది. ఈ వివాదాస్పద సవరణకు వ్యతిరేకంగా డిఎంకె సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయనుంది. వక్ఫ్‌బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేసే, మైనారిటీ జనాభాను బెదిరించే కేంద్ర ప్రభుత్వ చట్టానికి వ్యతిరేకంగా తమిళనాడు పోరాడుతుంది' అని ఆయన అన్నారు.

# అమెరికాలో విదేశీ విద్యార్థులపై ఎఐ నిఘా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అక్కడి విదేశీ విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎట్నుంచి ఏ ముప్పు వచ్చి మీదపడుతుందోనని వారంతా బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కొందరు విదేశీ విద్యార్థులపై ట్రంప్ యంత్రాంగం బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. వీరంతా స్వచ్ఛందంగా అమెరికాను వదిలిపెట్టి వెళ్లిపోవాలంటూ వందలాది మందికి యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ (డీఓఎస్) నుంచి ఇటీవలే ఈ–మెయిళ్లు అందాయి.

హమాస్ అనుకూల ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులతోపాటు.. ఆందోళనల్లో పాల్గొన్న వారిని, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్, లైక్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ నేపథ్యంలో ట్రంప్ యంత్రాంగం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. విదేశీ విద్యార్థులపై నిఘా పెట్టేందుకు కృత్రిమ మేధస్సు (ఎఐ) టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడంతోపాటు.. సోషల్ మీడియాలో వారికి అనుకూల పోస్టులు పెడుతున్న వారిని గుర్తించేందుకు ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎఐ టెక్నాలజీతో అంతర్జాతీయ విద్యార్థులపై నిఘా పెట్టే ఈ కార్యక్రమానికి విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వం వహిస్తున్నారని విదేశాంగ శాఖ సీనియర్ అధికారులు తెలిపారు.

# ప్రతీకార చర్యలు తప్పవు : చైనా

బీజింగ్ :తమ దేశ దిగుమతులపై విధించిన 'ప్రతీకార' సుంకాలను వెంటనే రద్దు చేయాలని చైనా అమెరికాను కోరింది. తమ దేశ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన ప్రతీకార చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ట్రంప్ చర్య గత కొన్ని సంవత్సరాలుగా బహుపాక్షిక వాణిజ్య చర్చలలో కుదిరిన ఒప్పందాల ప్రయోజనాల సమతుల్యతను దెబ్బతీస్తోందని చైనా వాణిజ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా చాలాకాలంగా ఎంతో ప్రయోజనం పొందిందనే వాస్తవాన్ని విస్మరించిందని మండిపడింది. బుధవారం ట్రంప్ చైనాపై 34 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు,

ఈ సంవత్సరం ప్రారంభంలో ఆయన విధించిన 20 శాతం సుంకానికి అదనంగా, నూతనంగా విధించిన 34 శాతంతో చైనా దిగుమతులపై విధించిన మొత్తం సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో ట్రంప్ బెదిరించిన 60 శాతానికి దగ్గరగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రతీకార సుంకాలను విధించారు. మిత్రదేశాలు, ప్రత్యర్థులను ఒకే విధంగా సవాలు చేస్తూ ప్రతీకారం తీర్చుకుంటామని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వైట్‌హౌస్‌లోని రోజ్‌గార్డెన్‌లో నిర్వహించిన 'మేక్ అమెరికా ఎగైన్ వెల్త్ ' కార్యక్రమంలో సుంకాల జాబితాను ప్రకటించారు. అమెరికా 'లిబరేషన్ డే' గా అభివర్ణించారు.



# చక్కని ఆరోగ్యం





## మునగాకు నీరు తాగండి..

### ఊహించని ప్రయోజనాలు పొందండి!

ఆయుర్వేదంలో మునగను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు.. ఎందుకంటే శరీరానికి అవసరమైన అన్ని పోషకవిలువలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. మునగ చెట్ల ఆకులు, కాయలు, పూలు, మరియు వేర్లు ఇలా అన్ని భాగాలూ ఉపయోగకారమే. వీటిలో శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్స్ ఏ, సి, ఈ, తోపాటు పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాల్షియం ఎముకల దృఢత్వానికి అత్యంత కీలకం. మునగాకు పోషకాల ఖజానగా పిలుస్తారు. మునగ ఆకులకి ఆయుర్వేదంలో కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఆయుర్వేదంలో చెప్పిన విధంగా వాత, కఫ, పీత వంటి రోగాలను నయం చెయ్యగల లక్షణం మునగ ఆకులకు ఉంది. పరగడుపున మునగ ఆకుల నీటిని తాగడం వలన, శరీరంలో ఉండే మలినాలు శుభ్రం చేస్తుంది.

అంతేకాకుండా రక్తంలో చెక్కర స్థాయిని నియంత్రణలో ఉంచడంలోనూ తోడ్పడుతుంది. దీనితో పాటు శరీరానికి అవసరమైన శక్తిని కూడా అందుతుంది. మునగాకులో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మునగాకు రసం శరీరంలో కొవ్వును కరిగించి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. మునగలోని గుణాలు దీర్ఘకాలిక వ్యాధులైన గుండె, మధుమేహాన్ని నియంత్రించడంలో తోడ్పడతాయి. మునగ ఆకుల నీటిని ప్రతిరోజు తాగడం వల్ల ఇలాంటి వ్యాధులు దరి చేరకుండా కాపాడుతుంది. కీళ్లనొప్పులతో బాధపడేవారు మునగాకుల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఇంఫ్లమేషన్ తగ్గి, కీళ్ల నొప్పులు దూరమవుతాయి. ప్రతి రోజూ ఉదయం పరగడుపున మునగాకు నీటిని తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను బల పరుస్తుంది. దీంతో పలు రకాల ఇన్ ఫెక్షన్లు, రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. డయాబెటిస్ రోగులకు మునగాకు రసం చాలా ప్రయోజనకరం. శరీరంలోని విషతత్వాలను తొలగించడానికి మునగాకు రసం సహాయపడుతుంది. ఉదయాన్నే మునగాకు రసం తాగడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మితంగా తీసుకోవడం మంచిది.

## తాగునీటిలో చిటికెడు ఉప్పు కలిపి చూడండి..!



ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరం ఎక్కువగా చెమట పట్టే అవకాశం ఉంటుంది. దీని వల్ల నీటి లోపం, ఎలక్ట్రోలైట్ల తగ్గుదల జరుగుతుంది. అలాంటి సమయంలో గ్లాసు నీటిలో చిటికెడు ఉప్పు కలిపి తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంతో పాటు జీర్ణక్రియ మెరుగుపరచి, కండరాల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఎండాకాలంలో వేడిని తట్టుకుని శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం ఎంతో అవసరం. ఎక్కువ చెమట పట్టడం, నీటి లోపం, ఎలక్ట్రోలైట్ల తగ్గుదల వంటి సమస్యలు ఆరోగ్యంపై ప్రభావం చూపించవచ్చు. అటువంటి సమయంలో గ్లాసు నీటిలో చిటికెడు ఉప్పు వేసుకొని తాగితే శరీరానికి అనేక రకాలుగా మేలు జరుగుతుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడటమే కాకుండా.. జీర్ణక్రియ మెరుగుపడటానికి కండరాల నొప్పులను తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుంది. మన శరీరం చెమట ద్వారా ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో శరీరంలో ఎలక్ట్రోలైట్లు తగ్గిపోతే నీరసం, దాహం, మలబద్ధకం, తలనొప్పి వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఈ లోటును భర్తీ చేసేందుకు తాగునీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. ఇది సోడియం, పొటాషియం, మాగ్నీషియం లాంటి ఖనిజాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. శరీరానికి తేమను నిల్వ ఉంచే సామర్థ్యం ఎంతో అవసరం. ఎక్కువగా చెమట పట్టే పరిస్థితుల్లో ముఖ్యంగా ఎండలో ఎక్కువ సేపు పనిచేసే వ్యక్తులు, వ్యాయామం చేసే వారు డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కొంటారు. ఉప్పులో ఉండే సోడియం శరీరంలోని నీటిని నిల్వ ఉంచేలా సహాయపడుతుంది. దీనివల్ల నీరసం అలసట సమస్యలు తగ్గి శరీరం ఉల్లాసంగా ఉంటుంది. వ్యాయామం చేసినప్పుడు శరీరం అధిక శక్తిని వినియోగిస్తుంది.


కండరాల నొప్పి, అలసట అనుభవించినప్పుడు తక్షణ ఉపశమనం పొందేందుకు ఉప్పునీరు మంచి పరిష్కారం. దీనివల్ల కండరాలకు కావలసిన పోషకాలు అందుతాయి. అలాగే ఎలక్ట్రోలైట్ల బ్యాలెన్స్ మెరుగవుతుంది. కండరాల తిమ్మిరి, నరాల బిగుతు సమస్యలు ఎదురైనప్పుడు ఉప్పునీరు తాగడం ఎంతో మేలు చేస్తుంది. ఆహారం సరిగ్గా జీర్ణమవ్వాలంటే శరీరంలో సరైన మోతాదులో ఆమ్లాలు ఉత్పత్తి కావాలి. కొన్ని సందర్భాల్లో ఆమ్ల ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పుడు ఆహారం త్వరగా జీర్ణమవ్వక, గ్యాస్, కడుపుబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఉప్పునీరు తాగడం వల్ల కడుపులో ఆమ్ల స్థాయిలను సరిగ్గా ఉంచి జీర్ణక్రియ మెరుగుపరచగలదు. తాగునీటిలో చిటికెడు ఉప్పు కలిపి తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది

. అయితే ఇది అందరికీ సెట్ అవ్వదు. ముఖ్యంగా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఉప్పునీరు తాగడం మానుకోవడం మంచిది. అధిక ఉప్పు తీసుకోవడం మూత్రపిండాలపై ఎక్కువ ఒత్తిడిని కలిగించవచ్చు. అలాగే హై బ్లడ్ ప్రెజర్ ఉన్నవారు కూడా వైద్యుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే ఉప్పునీరు తాగాలి. చిటికెడు ఉప్పుతో నీటిని తాగడం అనేది సాధారణమైన విషయం అయినప్పటికీ.. ఇది శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

## చెప్పులు లేకుండా గడ్డి మీద నడిస్తే

### శారీరకంగా ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో..

గడ్డి మీద చెప్పులు లేకుండా నడవడం అనేది చాలా సులభమైన, సహజమైన కార్యకలాపాలలో ఒకటి. అయితే ఇది చాలా మంచి ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే అలవాటు. కనుక ఈ సారి మీరు గడ్డి ఉన్న ప్రాంతంలోకి వెళ్ళినప్పుడు కాళ్ళకు ఉన్న పాదరక్షలు బూట్లు తీసి నడవండి. ఇలా ప్రకృతితో తిరిగి కనెక్ట్ అవ్వడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఆస్వాదించండి. లాన్ లో పాదాలకు చెప్పులు లేకుండా నడవడం వలన శారీరకంగా, మానసికంగా చోటు చేసుకునే పెద్ద మార్పులకు.. ఒక చిన్న అడుగు. వ్యాయామంలో ఇప్పుడు నడక ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది. సరిగ్గా చేస్తేనే నడక వలన అనేక ప్రయోజనాలు కలుగుతాయి. గడ్డి మీద చెప్పులు లేకుండా నడవడం అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించే అలవాటు. చాలా సార్లు మనం ప్రకృతితో తిరిగి కనెక్ట్ అవ్వడం ఆశ్చర్యకరమైన ఆరోగ్య ప్రయోజనాలను తెస్తుంది. గడ్డి పై నడక అనేది విశ్రాంతినిచ్చే అనుభవంగా అనిపించినప్పటికీ.. గడ్డి మీద చెప్పులు లేకుండా నడవడం శారీరంకగా, మానసికంగా ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గడ్డి మీద చెప్పులు లేకుండా నడవడం వల్ల కలిగే ప్రయోజనాల్లో ముఖ్యమైంది తక్షణ మానసిక స్థితిని మెరుగుపరచడం. ప్రకృతిలో ఉండటం వల్ల ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. 2013 లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం.. పరిసరాల్లోని పచ్చదనం స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. చెప్పులు లేకుండా నడిచినప్పుడు.. భూమిని నేరుగా తాకడం స్థిరంగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనిని "ఎర్తింగ్" లేదా "గ్రౌండింగ్" అని పిలుస్తారు. ఈ సహజ సంబంధం నాడీ వ్యవస్థపై శాంతపరిచే ప్రభావాన్ని



చూపుతుంది. ఆందోళన, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాల్లో సహజ కదలికలు ఏర్పడతాయి. ఇది భంగిమ, సమతుల్యతను మెరుగుపరుస్తుంది. గడ్డి మీద నడవడం వల్ల మీ పాదాలలో ఎక్కువ కండరాలు సక్రియం అవుతాయి. మెరుగైన అమరికను ప్రోత్సహిస్తాయి. కాలక్రమేణా ఈ అలవాటు పాదం, కాలు కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది, ఇది మెరుగైన సమతుల్యత, భంగిమను ఏర్పరుస్తుంది. గడ్డి మీద చెప్పులు లేకుండా నడవడం వల్ల కలిగే మరో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చెప్పులు లేకుండా నడిచినప్పుడు పాదాలు సహజంగా నేలను నొక్కుతూ కదులుతాయి. ఇద శరీరం అంతటా రక్త ప్రవాహాన్ని ప్రేరేపిస్తుంది. 2024లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం గడ్డి మీద చెప్పులు లేకుండా నడిచే వ్యక్తులు సమతుల్య రక్తపోటును కలిగి ఉన్నారని నిరూపించబడింది. ఈ అలవాటు చర్య వాపును తగ్గించడంలో పాటు కాళ్ళు, పాదాలలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది వెరికోస్ వెయిన్స్ లేదా పేలవమైన ప్రసరణ వంటి పరిస్థితులను నివారించడంలో సహాయపడుతుంది. గడ్డి మీద క్రమం తప్పకుండా చెప్పులు లేకుండా నడవడం వల్ల మీ శోషరస వ్యవస్థ కూడా ఉత్తేజాన్ని ఇస్తుంది. ఇది విషాన్ని మరింత సమర్థవంతంగా బయటకు పంపడంలో సహాయపడుతుంది. గడ్డి వంటి సహజ ఉపరితలం మీద నడవడం వల్ల పాదాల కండరాలు, స్నాయువులు బలోపేతం అవుతాయి. పాదం సహజ వంపును కూడా ప్రోత్సహిస్తుంది.

## శరీరానికి కావాల్సిన పోషకాలు అందించే టాప్ బెస్ట్ ఫుడ్స్..

శరీర ఆరోగ్యం మాంసం మరియు తేలికపాటి జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం శరీరానికి తగిన పోషకాలను అందించాలి. కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలు ఇమ్యూనిటీని పెంచి, జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది, శరీరం స్ఫూర్తివంతంగా ఉంటుంది. ఆహారం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశం. సరైన ఆహారం తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పోషక విలువలతో నిండిన కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి తగిన న్యూట్రియంట్స్ అందుతాయి. ఆహారం ద్వారా శరీరానికి తగిన ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు అందిస్తే ఆరోగ్య సమస్యల నుండి రక్షణ పొందవచ్చు. నల్ల నువ్వులు పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో అధికంగా కాల్షియం, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు చాలా మేలు చేస్తాయి. వీటిని తరచుగా ఆహారంలో చేర్చుకుంటే ఎముకలు బలంగా మారటమే కాకుండా శక్తివంతంగా మారుతాయి. నువ్వుల నూనెను వాడడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. మఖానా తక్కువ క్యాలరీలతో పాటు మంచి పోషకాలను కలిగి ఉంటుంది. వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మఖానాలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఇవి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పొడిగా ఉండే మఖానాను కాస్త వేయించి తినడం వల్ల రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యకరంగా కూడా ఉంటుంది. కలోంజీ గింజల్లో అనేక పోషకాలు ఉండటంతో శరీరానికి ఆరోగ్య




ప్రయోజనాలను అందిస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరచటంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతి రోజు తక్కువ మోతాదులో కలోంజీ గింజలు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మొలకలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజలతో నిండి ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను తగ్గించటంతో పాటు శరీరానికి తగిన విటమిన్లను అందిస్తాయి. మొలకలు తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గిపోతుంది. వీటిని ఉడికించి లేదా పచ్చిగా తీసుకోవచ్చు. పనసలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనిలో విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండటంతో శరీరానికి తగిన పోషకాలు అందుతాయి. పనస తినడం వల్ల గట్ హెల్త్ మెరుగుపడుతుంది. బాదంలో శరీరానికి అవసరమైన ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచటంతో పాటు శరీరానికి తగిన శక్తిని అందిస్తాయి. బాదాన్ని రాత్రి నీటిలో నానబెట్టి తినడం వల్ల ఇంకా మంచి ప్రయోజనాలు పొందవచ్చు. మిల్లెట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ధాన్యాలు. వీటిలో ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇవి శరీరానికి పోషకాలను అందించడంలో సహాయపడతాయి. మిల్లెట్స్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా బరువు అదుపులో ఉంటుంది. ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రతిరోజూ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.

## ఉల్లిపాయ టీ ఆరోగ్య ప్రయోజనాలు

ఉదయం చాలామంది నిద్ర లేవగానే బెడ్ కాఫీ, టీ తాగుతూ ఉంటారు. కొంతమంది అయితే రెండు మూడు కప్పులు కూడా తాగుతూ ఉంటారు. నిజానికి కాఫీకి ఇలా ప్రతిరోజు టీలు, కాఫీలు తాగడం మంచిదేనా? ఇలా తాగడం అస్సలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం టీలు కాఫీలు అతిగా తాగడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా రోజు ఉదయాన్నే టీ, కాఫీ తాగడం వల్ల కొంతమందిలో పొట్ట సంబంధిత సమస్యలు కూడా వస్తున్నాయి. అందుకే టీ, కాఫీలకు బదులుగా ఉదయాన్నే ఉల్లిపాయతో తయారు చేసిన టీ తాగితే అధిక బెనిఫిట్స్ పొందుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయ టీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. దీనిలో లభించే మూలకాలు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఉల్లిపాయతో చేసిన టీ ఉదయాన్నే తాగడం వల్ల శరీరానికి ఫ్లైవనాల్ అనే పోషకం పుష్కలంగా లభించి.. రక్తపోటును నియంత్రిస్తుంది. ముఖ్యంగా ఉల్లిపాయ టీ తాగడం వల్ల గుండె సంబంధిత సమస్యలు కూడా రాకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ ఆనియన్ టీని ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు.. దీనికి కావాల్సిందల్లా కొన్ని మసాలా దినుసులు, ఉల్లిపాయలు. ఉల్లిపాయ టీ నిద్రలేమి, అధిక రక్తపోటు, క్యాన్సర్, చక్కెర స్థాయి, రక్తహీనత, కడుపు సంబంధిత వ్యాధి, బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. మీరు వ్యాధులను దూరంగా ఉంచుకోవాలనుకుంటే ఈరోజు నుండే ఉల్లిపాయ టీని క్రమం తప్పకుండా తాగడం అలవాటు చేసుకోండి. ఉల్లిపాయ టీ తాగడం మీకు కొంచెం వింతగా అనిపించవచ్చు. కానీ మీరు దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే దాని ప్రయోజనాలను మీరు స్పష్టంగా చూస్తారు. ఉల్లిపాయ టీ క్యాన్సర్‌లో సహాయపడుతుంది. మధుమేహం నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్తపోటు నివారణగా పనిచేస్తుంది. ముందుగా ఈ ఉల్లిపాయ టీని తయారు చేసుకోవడానికి ఓ పెద్ద బౌల్ తీసుకోవాలి. అందులో రెండు గ్లాసుల నీటిని పోసుకొని మసాలా దినుసులు అన్ని వేసుకొని, ఉల్లిపాయలు వేసుకొని బాగా ఉడకబెట్టుకోండి. ఇలా అన్నీ ఉడకబెట్టిన తర్వాత ఒక గాజు గ్లాసులోకి టీని సర్వ్ చేసుకుని, అందులో కావలసినంత తేనెను వేసుకొని బాగా మిక్స్ చేసుకోండి. ఇలా మిక్స్ చేసుకుని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే.. అన్ని రకాల అనారోగ్య సమస్యలు దూరమవుతాయి.

## సమ్మర్‌లో చల్లగా ఉండాలంటే..!



వేసవి కాలం వచ్చేసింది. రోజు రోజుకు ఎండ తీవ్రత విపరీతంగా పెరిగిపోతుంది. భానుడు భగ భగలతో తన ప్రతాపం చూపెడుతున్నాడు. దీంతో చాలా మంది ఏదైనా పని కోసం బయటకు వెళ్లాలంటే, భయపడిపోతున్నారు. ఎందుకంటే విపరీతమైన వేడితో చాలా ఇబ్బందిపడాల్సి వస్తుంది. ముఖ్యంగా బయటకు వెళ్తే వడదెబ్బ తలగడం వలన అలసట వంటి అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందువలన ఎప్పుడూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం వలన అలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కాగా, సమ్మర్‌లో మీ శరీరం ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. వేసవి రోజుల్లో మీ శరీరం చల్లగా ఉంచుకోవాలంట. తప్పకుండా రోజూ ఎక్కువ మోతాదులో మంచి నీరు తాగడమే కాకుండా, హైడ్రేటింగ్ జ్యూస్‌లు తీసుకోవాలంట. వేసవిలో చాలా వేడి ఉక్కపోత ఉంటుంది. అందువల ఇలాంటి సమయంలో వేడి నీటికంటే చన్నీటి స్నానమే ఉత్తమం. చల్లటి నీటితో స్నానం చేయడం వలన శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుందంటున్నారు నిపుణులు. వేసవిలో ఎక్కువ నీరు ఉండే పండ్లను మాత్రమే తీసుకోవాలి. మీ ఆహారంలో హైడ్రేటెడ్ ఫ్రూట్స్, కూరగాయలు తీసుకోవడం వలన శరీరం చల్లగా ఉంటుంది. వేడి నుంచి ఉపశమనం పొందవచ్చు. వేసవి రోజుల్లో మీరు ధరించే దుస్తులు కూడా మీ శరీర ఉష్ణోగ్రతపై ప్రభావం చూపిస్తాయి. అందువలన తేలికగా, వదులుగా ఉండే దుస్తులను ఎంచుకోవడం ఉత్తమం.

# సినిమా




## మ్యాడ్ హీరోతో కొత్త సినిమాని ప్రకటించిన నిహారిక.. అమ్మడి ప్లానింగ్ మాములుగా లేదు..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. జొన్నలగడ్డ చైతన్యతో విడిపోయిన తర్వాత కొన్నాళ్లు వేదాంతం వల్లించిన నిర్మాత ఇప్పుడు కెరీర్‌లో స్థిర పడేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తుంది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్సులో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు.

## హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పోలీసుల తీరుపై విద్యార్థులు, ప్రొఫెసర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.





## వీరమల్లు సందేహాలు తీరినట్టే

పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. వీఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.



## హీరోయిన్ శ్రీలీలకు ముఖ్యమంత్రి బహుమతి .. ఎందుకంటే?

పెళ్లి సందడి తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది శ్రీలీల. ఇటీవలే నితిన్ సరసన రాబిన్‌హుడ్ మూవీతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఉగాది కానుకగా రిలీజై థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లోనూ అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ సిక్కింలో జరుగుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ అంతా కలిసి ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సినిమా షూటింగ్ కోసం సిక్కింను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల, అనురాగ్ బసుకు తమ రాష్ట్ర సంప్రదాయం ప్రతిబింబించేలా బహుమతులు అందజేశారు. అంతేకాకుండా మూవీ షూటింగ్ సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎంఓ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనురాగ్ బసు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తామని వెల్లడించారు. ఇక్కడ షూటింగ్ సమయంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతు, ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉందని కార్తీక్ ఆర్యన్ అన్నారు. మాకు భద్రత కల్పించినందుకు సిక్కిం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా షూటింగ్ సజావుగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిక్కింలోని ప్రకృతి దృశ్యాలు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తనను ఆకర్షించాయని హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఈశాన్య రాష్ట్రానికి తన మొదటి పర్యటనను నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

# వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి



**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు.

అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేందన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదని.. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని చెప్పారు. మత విశ్వాసాల విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి రిజిజు అన్నారు. వక్ఫ్ పాలకవర్గాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, మహిళలకు ప్రాతినిధ్యం తీసుకొచ్చేలా కొత్త బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలో సుమారు 40 సవరణలు చేశామన్నారు.గతేడాది ఆగస్టులోనే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ? జేపీసీ కి బిల్లును పంపింది. కమిటీ కొన్ని ప్రతిపాదనలతో బిల్లును ఆమోదించింది. కొత్త వక్ఫ్ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అక్కడ ఆమోదం పొందితే.. వెంటనే రాజ్యసభలో ఇంట్రడ్యూస్ చేయనున్నారు. ఎన్డీయేకు సంఖ్యాబలం ఉండటంతో.. వక్ఫ్ బిల్లుకు దాదాపుగా పార్లమెంట్ ఆమోదం లభించినట్టేనని చెబుతున్నారు.

పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి..

వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఉభయ సభల సంయుక్త కమిటీలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగినంగత చర్చ ఎన్నడూ జరగలేదు. జాయింట్ పార్లమెంట్ కమిటీ (ఉమ్మడి కమిటీ) సభ్యులందరికీ ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇప్పటివరకు అన్ని మతాలు, సామాజిక వర్గాల వారు మొత్తం 284 ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను కమిటీకి సమర్పించారు. 25 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు సైతం తమ అభిప్రాయాలను సమర్పించాయి" అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "...జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ మాకు కాంగ్రెస్ లాంటి కమిటీ లేదు. మాకు ప్రజాస్వామ్య కమిటీ మాత్రమే ఉంది, అది మేధోమథనం చేసి నిర్ణయం తీసుకుంటుంది. 'కాంగ్రెస్ కే జమానే మే కమిటీ హోతీ థి జో తప్పా లగతీ థి'. మా కమిటీ చర్చల ఆధారంగా చర్చిస్తుంది, మార్పులు చేర్పులు చేస్తుంది. మార్పులను అంగీకరించకపోతే, ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రయోజనం ఏమిటి?" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.వక్ఫ్ బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. బీజేపీ హైకమాండ్ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. లోక్‌సభకు విధిగా హాజరు కావాలని విప్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించినట్టు కేంద్రం వెల్లడించింది. జేడీయూ , టీడీపీ సూచనలను బిల్లులో పొందుపర్చినట్టు కేంద్రం స్పష్టం చేసింది. కాంగ్రెస్ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. నేడు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్లుపై మాట్లాడేందుకు ఎన్డీఏ కూటమికి 4 గంటల 40 నిముషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 4 గంటల సమయాన్ని కేటాయించారు.రాజ్యసభలో గురువారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతామని చెప్పారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం, ఆమోదించడం ఒకే రోజు జరిగిపోతుందని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని ఆరోపించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ . బిహార్ సీఎం నితీష్, ఏపీ సీఎం చంద్రబాబు బిల్లుపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర మతాలకు లేని నిబంధనలను ముస్లింలకు ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు.

# కాళ్ల బేరానికి మావోయిస్టులు



**న్యూఢిల్లీ :** మావోయిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. కనిపిస్తే కాల్చేసుడే. 2026 మార్చి కల్లా దేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శపథం చేశారు. అన్నట్టుగానే.. వారానికో ఎన్‌కౌంటర్. పదుల సంఖ్యలో అన్నలు హతమవుతున్నారు. గడిచిన 3 నెలల కాలంలో 130 మంది మావోలను లేపేశాయి ఆర్మ్‌డ్ ఫోర్సెస్. తుపాకుల గర్జనతో అడవుల్లో మరణమృదంగం మోగుతోంది. జవాన్ల టార్గెట్‌గా ల్యాండ్‌మైన్లు పెడుతున్నా.. బలగాలు ముందే పసిగడుతున్నాయి. అంత పక్కాగా సాగుతోంది కూంబింగ్ ఆపరేషన్. వరుస మరణాలు, ఎదురుదెబ్బలతో మావోయిజం అల్లకల్లోలం అవుతోంది. ఎర్రజెండాలు భయంతో వణికిపోతున్నట్టున్నాయి. అమిత్ షా దెబ్బకు ఉలిక్కిపడుతున్న మావోయిస్టులు.. లేటెస్ట్‌గా శాంతి చర్చలకు సిద్ధం అంటూ ముందుకొచ్చాయి. వందలాది మంది కామ్రేడ్లు నేలకొరిగాక.. ఉద్యమమే తుడిచిపెట్టుకుపోతుంటే.. ఇంతటి క్లిష్ట సమయంలో.. ఇంత ఆలస్యంగా శాంతి వచనాలు పలికితే ప్రయోజనం ఉంటుందా? అందుకు, అమిత్ షా ఒప్పుకుంటారా?శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటన విడుదల చేశారు. మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదలైంది. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని లేఖలో కోరారు. సానుకూలంగా స్పందిస్తే కాల్పులను విరమిస్తామని.. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం సృష్టించాలని లేఖలో కోరారు అభయ్.ఆపరేషన్ కగార్ పేరుతో సీఆర్పీఎఫ్, కోబ్రా, ప్రత్యేక బలగాలు కలిసికట్టుగా స్పెషల్ కూంబింగ్ చేస్తు?న్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్‌ను డైరెక్ట్‌గా డీల్ చేస్తున్నారు. అబూజ్‌మడ్‌లో మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. గత నెలలో ఒకే ఎన్‌కౌంటర్లో 30 మందికి పైగా మావోలు మరణించారు. ఆ తర్వాత మరో 10 మంది హతమయ్యారు. ఇలా ఫిబ్రవరిలో 40 మంది.. జనవరిలో 48 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు చంపేశాయి. గతేడాది ఛత్తీస్‌గడ్, దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్స్‌లో ఏకంగా 235 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఎప్పటికప్పుడు ఈ నెంబర్ పెరుగుతూనే పోతోంది. ఒకప్పుడు 14 రాష్ట్రాలలో ఉన్న మావో ఉద్యమం.. ప్రస్తుతం ఛత్తీస్‌గడ్‌కు మాత్రమే పరిమితమైంది.కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో టార్గెట్‌గా పోలీస్ బలగాలు అడవుల్ని జల్లెడ పడుతున్నాయి. అయితే, ఎంత గాలిస్తున్నా.. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మాత్రం చిక్కడు దొరకడు టైప్‌లో తప్పించుకుంటూనే ఉన్నాడు. కేంద్ర బలగాలకు చుక్కలు చూపిస్తున్నాడు. అబూజ్‌మడ్‌లో ప్రస్తుతానికి ఫుల్ యాక్టివ్‌గా ఉన్నది హిడ్మా ఒక్కడే. అతని కోసమే పోలీస్ వేట. ఎంతగా వెంటాడినా.. కుక్కలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో గాలించినా.. హిడ్మా మాత్రం దొరకట్లే. అతని కోసం ఏకంగా 125 గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. హిడ్మా హతమైతే.. ఇక దండకారణ్యంలో మావోయిజం అంతమైనట్టే. బహుషా అందుకే కాబోలు.. సడెన్‌గా మావోయిస్టులు శాంతి ప్రతిపాదనలో ముందుకొచ్చారు. కాల్పులు ఆపేస్తే.. తాము చర్చలకు వస్తామంటూ డీల్ తీసుకొచ్చారు. ఈ ఎత్తుగడ హిడ్మాను కాపాడుకోవడానికేనా? భద్రతా బలగాలది అప్పర్ హ్యాండ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో కాల్పుల విరమణకు కేంద్రం ఒప్పుకుంటుందా? అమిత్ షా అంత అమాయకుడా? చూడాలి ఏం జరుగుతుందో. కేంద్రం నో చెబితే మాత్రం.. అమిత్ షా చెప్పినట్టే వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిస్టులు మటాష్.

# డీలిమిటేషన్ సెగ.. ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశం దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు రేపుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టవద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవలే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు సమావేశం నిర్వహించి తీర్మానం చేశాయి. ఇందుకు సంబంధించిన మెమోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రధాని మోదీ ని కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి మార్చి 27వ తేదీన తాను రాసిన లేఖను స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై గత నెల 22న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశమైంది. తమిళనాడు రాజధాని చెన్నైలో తొలి సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎంపీలు, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఎట్టిపరిస్థితుల్లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయొద్దని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించేది లేదని ఈ సమావేశంలో తీర్మానించారు. రెండో సమావేశంలో హైదరాబా ద్‌లో జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**బెంగళూరు :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి, రన్యాతో ఏదో ఒక సమస్యను ఎదురవుతోందని, అందువల్ల, అతను విడాకులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా రన్యా రావుతో జతిన్ దూరంగా ఉన్నాడు. కాగా, అక్టోబర్ 6, 2024న బెంగళూరులోని బాస్టిన్ రెస్టారెంట్‌లో పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా రన్యా, జతిన్ కలుసుకున్నారు. వీరి నిశ్చితార్థం అక్టోబర్ 23, 2024న జరిగింది.వివాహం నవంబర్ 27, 2024న తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో గ్రాండ్‌గా జరిగింది. తరువాత, ఇద్దరు లావెల్లె రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. కానీ, వివాహం జరిగిన ఒక నెలలోనే రన్యా, జతిన్ మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. పెళ్లైన రెండు నెలలకే రన్యా దుబాయ్ వెళ్లింది. రన్యా తరచుగా దుబాయ్‌కు వెళ్తుండటంపై జతిన్ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవలు ప్రస్తుతం విడాకుల దశకు కూడా చేరుకున్నాయి. అయితే దుబాయ్ వెళ్లొద్దని జతిన్ ఎంత చెప్పినా రన్యా మాత్రం, తన స్నేహితుడు తరుణ్ తో కలిసి బంగారం అక్రమ రవాణా చేసేదని సమాచారం.తాజాగా రన్యా దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న ఆరోపణలతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆమె అరెస్టు తర్వాత, ఆఖీఎ అధికారులు ఆమె భర్త జతిన్ హుక్కేరిని కూడా ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తారేమో అని జతిన్ ముందుగానే హైకోర్టును ఆశ్రయించాడు. రన్యా రావుపై వచ్చిన ఆరోపణలతో జతిన్‌కు ఎలాంటి సంబంధం లేదని జతిన్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రభులింగ నవదగి కోర్టుకు వెల్లడించారు. పెళ్లైన నెలలోపే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు, తమ మధ్య నెలకొన్న విభేదాల కారణంగా విడాకులు కావాలని జతిన్ కోరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్



**న్యూఢిల్లీ:** సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్ఎస్ తార్కాష్‌ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 విడుదలైంది. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తొలిస్థానంలో నిలిచారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. మస్క్ తర్వాత ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచారు. ఆయన నికర విలువ 216 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 215 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో యూఎస్ టాప్‌లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో 902 మంది సంపన్నులు ఉన్నారు. ఆ తర్వాత చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. మరో భారతీయుడు గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఇక ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఫోర్బ్స్ జాబితాలో చేరారు. వీరిలో పలువురు హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## హైవేపై రెండు బస్సులు, కారు ప్రమాదం.. పలువురు మృతి



**ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బుల్దానాలో బుధవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. షీగాన్-కామ్‌గాన్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు.. బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన రెండు వాహనాలను మరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.